నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

వీడీసీలు చట్టబద్ధ వ్యవస్థ కాదు

- వీడీసీ సభ్యులను బైండోవర్ చేసిన సీఐ మల్లేశ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) చట్ట బద్దమైన వ్యవస్థ కాదని, గ్రామాలలో విడిసి లో సభ్యులుగా ఉన్న లేక విడిసి పేరుతో గ్రామాలలోని సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తూ, భయ బ్రాంతులకు గురి చేస్తూ వారి వద్ద నుండి అక్రమ వసూళ్ల చేసినట్లయితే వెంటనే బాధితులు, ప్రజలు నిర్భయంగా వారిపై పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయాలని సీఐ మల్లేశ్ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సిఐ కె మల్లేష్ తెలిపారు. ధర్పల్లి మండలం మైలారం, డిచ్ పల్లి మండలంలోని కొరట్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కొరట్ పల్లి వాగు విషయంలో గొడవపడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగానే ఇరు గ్రామాల వీడీసీ సభ్యులను తహసీల్దార్‌ల ఎదుట ముందస్తు బైండోవర్ చేశారు. ఇరు వీడీసీ సభ్యులకు సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఎమ్మెల్యే గారు ఎప్పుడొస్తారు..?

- మదన్‌మోహన్ రాక కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-రామారెడ్డి

అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి, గెలిచి దాదాపు రెండు నెలలు పూర్తి అవుతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల మదన్మోహన్‌రావు రామారెడ్డి మండలానికి ఎప్పుడు వస్తారోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయం నుండి ఆనవాయితీగా ప్రచారాన్ని ప్రారంభిస్తారు. ఇలాంటి ఆనవాయితీ ఉన్న మండలాన్ని అభివృద్ధి కోసం త్వరగా మదన్ మోహన్ రావు మండలాన్ని సందర్శించి అభివృద్ధి పనులను ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పస్తులతో ప్రత్యేక తరగతులకు..

- ప్రభుత్వ స్కూళ్లల్లో పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- అల్పాహారం అందక నీరసించి చదవుపై దృష్టి సారించలేకపోతున్న పిల్లలు
- ప్రభుత్వం, పాలకులు ముందుకు రావాలని కోరుతులున్న తల్లింద్రులు

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో బడుగు, పేద, మధ్య తరగతి, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే ఎక్కువ శాతం విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించే విద్యార్థులకు గతంలో అల్పాహారం ప్రభుత్వం అందించగా.. ఈసారి ఇంకా అమలు చేయకపోవడంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. చదువు మీద దృష్టిసారించలేకపోతున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్ల నుంచి ఈసారి 11,960 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. వీరిలో జిల్లావ్యాప్తంగా 187 జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల నుంచి 6569 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ స్కూళ్లల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతులను ఉదయం 8:45 నుండి 9:45 వరకు, సాయంత్రం 4:30 నుండి 5:30 వరకు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది.


పదో తరగతి విద్యార్థులకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

అల్పాహారం అందించని ప్రభుత్వం

ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు సాయంత్రం 6 గంటల వరకు స్కూళ్లలోనే ఉంటున్నారు. కేవలం మధ్యాహ్న భోజనం చేసి సాయంత్రం వరకు ఉండాల్సి వస్తుంది. సాయంత్రం వరకు అల్పాహారం అందించక పోవడంతో విద్యార్థులు నీరసిస్తున్నారు. దీంతో చదువు శ్రద్ధ తగ్గుతుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం, దాతలు అల్పాహారం అందించడానికి ముందుకు రాకపోవడంతో విద్యార్థులు పస్తులతోనే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. పాలకులు స్పందించి విద్యార్థులకు అల్పాహారం అందించేలా కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమయపాలన పాటించని పలువురు ఉపాధ్యాయులు

ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినా పలువురు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో ప్రత్యేక తరగతులు అనుకున్నంత మేర కొనసాగడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పేరుకు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండటంతో పదవ తరగతి విద్యార్థులు నష్టపోతున్నారు. పలు పాఠశాలలో సెలబస్ పూర్తికాకపోవటం విద్యార్థుల పరీక్షలకు సన్నద్ధం కావటానికి ఇబ్బందిగా ఉంది.

పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు

ముదాం అరుణ్. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కామారెడ్డి



ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంలో ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులకు సమయపాలన పాటించకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుంది. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవలసిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. గత ప్రభుత్వం అల్పాహారం అందించగా, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం అందించకపోవడం బాధాకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి నాణ్యమైన విద్యతోపాటు, అల్పాహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తున్నాం.

అల్పాహారంపై ఇంకా ఆదేశాలు అందలేదు

రాజు. జిల్లా విద్య అధికారి. కామారెడ్డి



జిల్లా పరిషత్ పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము. ప్రభుత్వం గత సంవత్సరం విద్యార్థులకు అల్పాహారం అందించింది. ఈ విద్యా సంవత్సరం ఇంకా ఆదేశాలు అందలేదు. జిల్లావ్యాప్తంగా సిలబస్ పూర్తి అయ్యింది. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తీసుకుంటాం. ఎంఈవో, హెచ్ఎంలు నిరంతరం పర్యవేక్షించాలి.

బీబీపాటిల్ పయనమెటు..?

- మహారాష్ట్రకా.. మళ్లీ జహీరాబాద్‌లో పోటీనా?
- మహారాష్ట్రలో బంధువర్గం.. అక్కడే బరిలో నిలిచే అవకాశం..!
- అన్ని పార్టీల్లో పెరుగుతున్న ఆశవాహులు

నవతెలంగాణ-కోటగిరి


ఎంపీ బీబీ పాటిల్

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబీ పాటిల్ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఏ పార్టీ నుంచి నిలబడతారో అర్థం కాని పరిస్థితి బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజల మధ్య హాట్ టాపిక్‌గా మారింది. ఈసారి బీఆర్ఎస్ పార్టీ నుంచి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు పోచారం భాస్కర్‌రెడ్డి బరిలో దిగుతారని ఊహాగానాలు ఊపొందుకున్నాయి. పిట్లంలో నిర్వహించిన జుక్కల్ నియోజకవర్గ కార్యకర్తల, నాయకుల సమావేశంలో మంగళవారం పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడంతో ఆ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చాయి.

మహారాష్ట్రలో బీబీ పాటిల్‌కు బంధువర్గం ఉండడంతో అక్కడి నుంచి నిలబడతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇది ఏమైనాప్పటికీ జహీరాబాద్ నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికలు రసవత్తరంగా సాగుతాయని అంచనాలు పెరుగుతున్నాయి.

ఇతర పార్టీలలో సైతం ఆశవాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అభ్యర్థిత్వం ఖరారు కోసం ఇప్పటి నుంచి ఎవరికి వారు తమ తమ ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పటికే ఆయా గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగతమైన బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజలకు దగ్గరగా వెళ్తున్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల వేడి నియోజకవర్గంలో ఒక కుదుపు కుదుపుతున్నాయి. మొత్తంగా పోటీ లోపాయి కారీగా ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారని స్థానిక నాయకులు ఒకరినొకరు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బీబీ పాటిల్ జహీరాబాద్, మహారాష్ట్ర ! అన్న ప్రశ్న తలెత్తుతుంది. అన్ని పార్టీల వారు జహీరాబాద్ ఎన్నికల వైపు చూస్తున్నారు. ఒక సామాజిక వర్గానికి చెందిన వర్గీయులు ఎక్కువగా ఉండటంతో ఆ సమాజానికి చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలు పెట్టారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

గాంధీ వర్ధంతి నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులున్నారు.

వాచ్‌టవర్‌తో ఉపయోగాలు

- అటవీ ప్రాంతంలో వాచ్‌టవర్‌ను పరిశీలించిన ఢిల్లీ బృందం

నవతెలంగాణ-లింగంపేట్


వాచ్‌టవర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

లింగంపేట్ మండలంలోని కోమటిపల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి వాచ్ టవర్ ను ఢిల్లీ నుంచి వచ్చిన అటవీ శాఖ బందం సభ్యులు పరిశీలించారు. నాగిరెడ్డిపేట్ రేంజ్ పరిధిలోని కోమటిపల్లి అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఘట్టమైన అటవీ ప్రాంతంలో వాచ్ టవర్ ను నిర్మాణం చేపట్టారు. వాచ్ టవర్ నిర్మాణం వల్ల అటవీ ప్రాంతంలో సుమారు 20 కిలోమీటర్ల పైగా ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించవచ్చని, గుర్తించవచ్చు తెలిపారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే గుర్తించవచ్చని వాటిని నిరోధించవచ్చు అన్నారు. అటవీ ప్రాంతంలో కదలికను సైతం వాచ్ టవర్ ద్వారా గుర్తించవచ్చని అన్నారు. ఈ బృందం సభ్యుల వెంట సిసిఎఫ్ సైదులు, ఎఫ్‌డీవో గోపాల్‌రావు, ఎఫ్ఆర్ఓ రమేష్, ఓంకార్, సెక్షన్ ఆఫీసర్ రవి, బీట్ ఆఫీసర్ అటవీ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

పత్తి మిల్లులో ప్రమాదం

- కూలీ కుడి చేతుకు తీవ్ర గాయాలు
- వీధినపడ్డ కుటుంబం.. లేబర్ చట్టం అమలయ్యేనా..?

నవతెలంగాణ-మద్నూర్


ఆదుకోవాలని కోరుతున్న కుటుంబీకులు

మద్నూర్ మండలం లోని హెచ్ కేలూర్ గ్రామపంచా యతీ పరిధిలోగల పత్తి మిల్లులో ప్రమాదం జరిగి ఒక కూలికి కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. కుడిచేతి మట్ట పూర్తిగా దెబ్బ తిన్నట్లు చేతి వేళ్ళు తెగిపోయి నట్లు ఎక్స్ రేలో స్పష్టంగా కనిపిస్తున్నట్టు గాయపడ్డ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి మిల్లులో లేబర్‌గా పనిచేస్తున్న మారుతి మహారాష్ట్రలోని గ్రామం కవల్గావ్ తాలూకా దెగ్లూర్ జిల్లా నాందేడ్. ఈ వ్యక్తి గత రెండు మూడు నెలలుగా పత్తి మిల్లులో పత్తి బేళ్ల మిషన్ల వద్ద కూలిగా పనిచేస్తున్నాడు. ప్రమాదవశాత్తు పత్తి బేళ్ల తయారీ మిషన్‌లో కుడిచేతు ప్రమాదానికి గురైంది. ఆ చేతు మట్టతోపాటు రెండు వేళ్లు పూర్తిగా విరిగినట్లు చేతి గాయానికి రాడ్లు వేసినట్టు గాయపడ్డ కూలి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన ఆ కూలికి ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు. ఒక మగ పిల్లగాడు, భార్య. మొత్తం కుటుంబంలో ఐదుగురు. కుటుంబ యజమాని ప్రమాదానికి గురై పనిచేసే కుడిచేతూ విరిగిపోవడం కుటుంబ పోషణకు లేబర్ చట్టాలు అమలయ్యేనా అంటూ మహారాష్ట్ర నుండి ఇక్కడికి కూలి కోసం వచ్చిన బాధిత కుటుబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో పరిశ్రమల శాఖ లేబర్ శాఖ చట్టాలు పకడ్బందీగా అమలవుతాయని ఆశ ఆ కుటుంబం ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గురై కుడి చేతు పనికి రాకుండా తీవ్ర గాయాన్ని రాడ్లు వేసి చికిత్స చేసినప్పటికీ ఆ చేతు బరువు ఎత్తే స్తోమత కోల్పోతుందని కుటుంబ పోషణ జరిగేది ఎలా అంటూ కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తికి పత్తి మిల్లు యజమాని దేగ్లూర్ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు.

కాంగ్రెస్ హయాంలోనే తండాల అభివృద్ధి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

కాంగ్రెస్ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ అంటేనే పేదల రాజ్యం అని రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి అన్నారు. మంగళవారం అయన మండలంలోని గుడి తండా సీతాయిపేట్ లో ఇటీవల నూతనంగా 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని అయన ప్రారంభించారు. అలాగే తండా వాసులు నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మగాంధీ విగ్రహానికి అయన ఆవిష్కరించారు. అనంతరము అయన మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని విధాలా అభివృద్ధి సాధించిందంటే అందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీల చేసిన సంస్కరణలతోనే నేడు భారతదేశం అభివృద్ధి పతంలో ఉందని అన్నారు.

16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

- విజయవంతం చేయండి
- సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు
- సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మిక వర్గం ఎన్నో ఏళ్లుగా పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక వర్గ సంక్షేమానికి తూట్లు పొడుస్తుంది. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ గ్రామీణ కార్మికులు పొట్టకొడు తుంది. సాగు చట్టాలను మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్న మోడీ చర్యలను నిరసించేం దుకు ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటీయు కార్యాలయంలో సమ్మె పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రం.. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బొగ్గు, విమానం, ఎల్ఐసి, వివిధ రంగాలను ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి అంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీని కార్మిక వర్గ ప్రజలు బొంద పెట్టాలని అన్నారు. బిజెపి గత ఎన్నికల హామీ నిరుద్యోగులకు 1 సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగల హామీ నేటికీ అమలు కాలేదని, నిరుద్యోగులకు 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే బిజెపి నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో పోటి చేయాలని డిమాండ్ చేశారు. జన్ ధన్ ఖాతాలలో ఒక్కొక్కరికి 15 లక్షలు నల్లధనం జమ చేస్తామని మోడీ చెప్పిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం హిట్ రన్ చట్టం తెచ్చి రవాణా కార్మికులకు ఈ చట్టం కార్మిక మెడలకు ఉరితాళ్ళుగా మారిందని అన్నారు. హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవాణా కార్మికులకు నెలకు 4,500 జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాలలో కొద్దో గొప్ప ఉపాధి దొరుకుతుంది అంటే అది ప్రజా పోరాటాలతోనే అని అన్నారు. వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని దీన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానానలు ఖండిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, సిఐటీయు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు, నన్నేసావ్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకూడదు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

పసుపు కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సరైన ధర చెల్లిస్తూ పంటను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు విక్రయాలు ఊపందుకుంటున్న నేపథ్యంలో, కలెక్టర్ మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, ట్రేడర్లు, కమీషన్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. పసుపు పంటకు ప్రస్తుతం మార్కెట్లో పలుకుతున్న ధర, పంట దిగుబడి, నాణ్యత తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పసుపు క్వింటాలుకు నాణ్యతను బట్టి 10 వేల నుండి 12 వేల రూపాయల వరకు ధర లభిస్తోందని రైతు ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే మార్కెట్‌కు పంట దిగుబడి ఎక్కువగా వస్తున్నందున ధర తగ్గే అవకాశం ఉందని, రైతులు నష్టపోకుండా ధర నిలకడగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల ప్రస్తుతం మార్కెట్లో పసుపు పంటకు ఆశించిన రీతిలోనే మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మార్కెటింగ్ ఏ.డీ గంగామణి, ఉద్యానవన శాఖ అధికారి నర్సింగ్ దాస్, రైతు సంఘాల ప్రతినిధులు అన్వేష్‌రెడ్డి, వి.ప్రభాకర్, దేవరాం, ట్రేడర్లు, కమిషన్ ఏజెంట్లు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయిస్తేనే రుణాలు



- బ్యాంకర్‌లతో కుమ్మక్కై 25 శాతం కమీషన్
- రైతులను నిలువునా ముంచుతున్న వైనం
- అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

నవతెలంగాణ-లింగంపేట్

పంట రుణాలు కార్పొరేషన్ రుణాల ఇప్పించడంలో దళారుల దందా కొనసాగుతుంది. దళాలతో పలువురు బ్యాంకర్లు కుమ్మక్కైనట్లు బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షకు 25 వేల చొప్పున 25 శాతం కమీషన్ తీసుకుంటూ రుణాలు ఇప్పిస్తున్నట్లు సమాచారం. రైతులు నేరుగా వెళ్లి రుణాలు అడిగితే రేపు మాపు అంటూ కాలం బ్యాంకర్‌లు కాలం వెళ్లదీస్తున్నారు. అదే దళారులను ఆశ్రయిస్తే వెంటనే రుణాలు మంజూరవుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై అధికారుల తీరుకు నిరసిస్తూ ఆందోళనలు చేపట్టినా, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

యాసంగి ప్రారంభం కావడంతో పంటలు సాగు చేయడానికి ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయడానికి రైతులు అవసరాల నిమిత్తం పంట రుణాల కోసం బ్యాంకుకు వెళ్తున్నారు. ఇది ఆసరాగా తీసుకున్న కొందరు దళారులు కార్పొరేషన్ పంట రుణాలు ఇప్పిస్తామని బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై పర్సెంటేజీలు తీసుకొని రైతులకు పంట రుణాలు కార్పొరేషన్ రుణాలు ఇప్పిస్తున్నట్లు తెలిసింది. కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 78 వివిధ బ్యాంకు శాఖలు ఉన్నాయి. ఇందులో 50కి పైగా బ్యాంకు శాఖలు రైతులకు నిర్దేశ్య లక్ష్యం మేరకు పంట రుణాలు, కార్పొరేషన్ రుణాలు పంపిణీ చేయాల్సి ఉంది. నిర్దేశిత మొత్తాన్ని చెల్లించినందుకు వడ్డీ రూపంలో వసూలు చేయడంతో పాటు దరఖాస్తు ఫారం నింపేందుకు కొంత మొత్తము రైతుల నుంచి రాబడుతున్నారు. దీనితో స్కిల్ ఆఫ్ ఫైనాన్స్ పంట రుణ పరిమితి అనుగుణంగా నవీకరణ చేస్తామని చెబుతూ రైతుల వద్ద నుండి దండుకుంటున్నారు. ఏకంగా లక్ష రూపాయల రైతు పంట రుణానికి అందిస్తే బ్రోకర్ల సాయంతో 20 వేల నుంచి 25వేల రూపాయల వరకు రైతుల వద్ద నుంచి గుంజుతున్నారు. అదేవిధంగా కార్పొరేషన్ రుణాలు ఇప్పించడంలో బ్రోకర్లది హవా కొనసాగుతుంది. 10 లక్షల రుణం ఇప్పిస్తే ముందస్తుగానే బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై పెద్ద మొత్తంలో దండుకుంటున్నారు.

కామారెడ్డి జిల్లాలో ఆయా మండలాల్లో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు తదితర బ్యాంకుల్లో దళారుల దందా కొనసాగుతుంది. జిల్లాలోని నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, బీర్కూర్, పిట్లం, మాచారెడ్డి, గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి, లింగంపేట్, రామారెడ్డితో పాటు ఆయా మండలాల్లో ఉన్నటువంటి బ్యాంకుల్లో గత కొన్ని రోజులుగా పంట రుణాలు కార్పొరేషన్ రుణాలు ఇప్పించడంలో దళారులు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు. నేరుగా బ్యాంకు మేనేజర్ వద్దకు కార్పొరేషన్‌లోన్ కోసం వెళితే కుంటి సాకులు చెబుతూ ఇవ్వడం లేదని బ్యాంకు మేనేజర్ సిబ్బంది తెలిసి చెప్తున్నారు.

పలుకుబడి ఉండి రాజకీయ ప్రమేయం ఉండి డబ్బున్న వారికే దళారుల సహకారంతో బ్యాంక్ అధికారులకు కుమ్మక్కై ప్రధానమంత్రి యోజన పథకం కింద రుణాల అందిస్తున్నారని రైతులు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని బ్యాంకుల్లో ఇదే దందా కొనసాగుతున్నట్లు తెలిసింది. లింగంపేట్ మండల కేంద్రంలోని బ్యాంకుల్లో దళారుల ప్రమేయం లేకుండా బ్యాంకు సిబ్బంది రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవని బహిరంగ విమర్శలు తలెత్తుతున్నాయి.

గత నాలుగు నెలల క్రితం ఖరీఫ్ సీజన్లో బీర్కూర్ మండల కేంద్రంలోని బ్యాంకు లో పంట రుణాల కోసం నవీకరణ చేసేందుకు దళారులు జోక్యం పెద్ద మొత్తంలో రైతుల వద్ద నుండి డబ్బులు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. పిట్లం మండల కేంద్రంలో బ్యాంకు ముందట ఆందోళన చేపట్టినా అధికారలుఉ మాత్రం స్పందించడం లేదు. లింగంపేట్ మండల కేంద్ర బ్యాంకులో పంట రుణాలు పంపిణీలో దళారుల ప్రమేయం ఉందని గత నాలుగు నెలల క్రితం రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండ పోయింది. లింగంపేట్ మండల కేంద్రంలోని బ్యాంకుల్లో దళారులతోపాటు కొందరు రాజకీయ నాయకుల ప్రమేయంతో పంట రుణాలు మరోవైపు ప్రధానమంత్రి యోజన పథకం కింద కార్పొరేషన్ లో పెద్ద మొత్తంలో తీసుకుంటూ బ్యాంకర్లతో కుమ్మక్కై దళారులు రుణాలు ఇప్పిస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో దళారులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు.

లింగంపేట్‌లో ఓ బ్యాంకులో 2000 మంది రైతులు ఉండగా కేవలం 100 మంది రైతులకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. మిగతా అరులైనటువంటి రైతులకు పంట రుణాల కోసం నెలల తరబడి బ్యాంకు చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోతోంది. దళారులను ఆశ్రయిస్తేనే వారం రోజుల్లో పంట రుణాలు ఇస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.

మూడు నెలల నుంచి తిరుగుతున్నా

నారాయణ. లింగంపల్లి

పంట రుణం కోసం మూడు నెలల నుంచి తిరుగుతున్నా. అయినా బ్యాంకు మేనేజర్ పంట రుణమిస్తాలేడు. రేపు మాపు అని పంట రుణాలు ఇస్తలేమని చెప్తున్నారు. బ్యాంకులో అప్పు లేదని రుణం ఇవ్వాలని ప్రాధేయపడ్డ ఫలితం లేకుండా పోయింది. బ్రోకర్లను పట్టుకుంటేనే రుణాలు ఇస్తుంద్రు.

బ్యాంక్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

సాయిబాబా. పోల్కంపేట్

కుటుంబ సభ్యులకు సమాచారం తెలియకుండా చనిపోయిన మా నాన్న ఖాతాలో నుండి డబ్బులు డ్రా చేసిన బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. ఈ విషయమై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశాము. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

నిబంధన ప్రకారమే పంట రుణాలు ఇస్తాం

భార్గవ్. లీడ్ బ్యాంకు మేనేజర్

నిబంధనల ప్రకారమే పంట రుణాలు బ్యాంకులు ఇస్తాయి. పంట రుణాల అందజేయడంలో దళారుల ప్రమేయం ఉన్నట్టు మా దృష్టికి రాలేదు. అలా ఉంటే ఫిర్యాదు చేయాలి. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాము.

కుటుంబాన్ని ఆదుకున్న ప్రజా సేవాసంస్థ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పెయింటర్ పని చేస్తుండగా అల్వాల పవన్ కుమార్ రెండంతస్తుల బిల్డింగ్ నుండి కిందపడి రెండు కాళ్లు చతికిలబడ్డాయి. లేవలేని స్థితిలో ఉంటున్నందున విషయం తెలుసుకున్న 'ప్రజా సేవ సైన్యం' స్వచ్ఛంద సంస్థ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పవన్ కుటుంబానికి నిత్యావసర సరుకులను ఇప్పించారు. వారి కుటుంబానికి అండగా మేముంటామంటూ మనో ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా సేవ సైన్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు టి. చిన్న విఠల్, ఉపాధ్యక్షులు డి. వినోద్ కుమార్, సభ్యులు పి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

మహిళా కానిస్టేబుల్ ఉదారత

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో మహిళా పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నిర్మల మంగళవార స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల విద్యార్థులకు రెండు కార్పెట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వినోద మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం కార్పెట్లను అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కానిస్టేబుల్ నిర్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం పాఠశాల ఆవరణలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. కార్యక్రమంలో ఏఎస్సై సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్పెట్లను అందజేస్తున్న కానిస్టేబుల్ నిర్మల

తల్లిదండ్రుల సమావేశం

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని ప్రతిభ హైస్కూల్‌లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారుగా 400 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ సుంకం హరీష్ విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం చేస్తున్న అనేక అంశాలను తల్లిదండ్రులతో పంచుకున్నారు. అలాగే విద్యార్థుల అభివృద్ధికి తల్లితండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెడ్ మాస్టర్ అశోక్ సూచనలు ఇచ్చారు. పాఠశాల పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా ఒడ్డెమ్ భాస్కర్-గడ్కోల్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ హర్షఫ్-సిరికొండ, జనరల్ సెక్రటరీగా నిమ్మపల్లి అనూష-కొండూరు, సలహాదారులుగా దువ్వూరి హర్షిత, కొలిప్యాక అశ్విని, కొక్కు శ్రీనివాస్, బర్మా రాము-సిరికొండ, పిట్ల రణధీర్ ఘడ్కోల్ ,గొల్లపల్లి సురేష్, గల్లాడి మహేందర్ కొండూరు, భూక్య రాజేందర్ గోప్యతండా కొండాపూర్‌ను ఎన్నుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ పెట్టడం వల్ల వెనుకబడిన పిల్లల ప్రత్యేకాభివృద్ధికి కృషి జరిగే అవకాశం ఉందని చాలామంది పేరెంట్స్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో పేరెంట్స్ సూచనలు తప్పకుండ పాటించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని పాఠశాల చైర్మన్ సుంకం శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బంది కుటుంబానికి చెక్కు పంపిణీ



జలంధర్ సతీమణికి చెక్కు అదజేస్తున్న సీసీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మరణించిన సిబ్బంది కుటుంబానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చేతుల మీదుగా చెక్కును మంగళవారం అందజేశారు. గత ఏడాది ఆగస్టు 9న బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎమ్. జలంధర్-హెూమ్ గార్డ్ ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనగా మృతిచెందారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ద్వారా వచ్చిన యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 30లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కల్మేశ్వర్ శింగెనవార్ జలందర్ సతీమణి అర్చనకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (లాఅండ్‌ఆర్డర్) ఎస్.జయ రామ్, ప్రొబేషనరి ఐ.పి.యస్., బి. చైతన్య రెడ్డి, హెూమ్ గార్డ్సు ఎసిపి పి.అరుణ్ కుమార్, బాల్కొండ ఎస్ఐ కె. గోపి, హెచ్‌డిఎఫ్.సి బ్యాంక్ మేనేజర్ కె. గంగాధర్, సాలరీ మేనేజర్ సంపత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గానికి వీడ్కోలు



పాలకవర్గానికి సన్మానం చేస్తున్న కార్యదర్శి, జీపీ సిబ్బంది

నవతెలంగాణ- బాల్కొండ

గ్రామ పంచాయితీ పాలకవర్గం సభ్యుల పదవి కాలం ముగుస్తుండడంతో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూస సునీత, ఉపసర్పంచ్ షేక్ వాహబ్, వార్డు సభ్యులను, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు పాలకవర్గం యొక్క సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో జరిగిన గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గానికి సహకరించి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంపీ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కోదండరాం, పీఎంపీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (పిఎంపి) అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, నిజామాబాద్ వారి జిల్లా డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పులగం మోహన్, ఉపాధ్యక్షులు లక్ష్మీరాజం, రవివర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి పోశాద్రి, జాయింట్ సెక్రెటరీ రాములు, జితేందర్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక తర్వాత శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డిని మంగళవారం అంకాపూర్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులు విలేకరుల సమస్యలను ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారని అన్నారు. విలేకరులు సమాజంలో కీలక పాత్ర వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్, ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, కోశాధికారి మహిపాల్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత చేపట్టి సాగునీరందించాలి

- కబ్జాదారుల నుంచి కుంట భూములను స్వాధీనం చేసుకోవాలి
- కాలువ పూడికపై తహసిల్దార్‌కు రైతుల ఫిర్యాదు

నవతెలంగాణ-బాల్కొండ

కాలువ పూడికతో తమ పంటలకు సాగునీరు అందడం లేదని, హైదర్ కుంట భూభాగం కబ్జాకు గురైందని రైతులు మంగళవారం బాల్కొండ తహశీల్దార్ ఏ.శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని శివారు ప్రాంతంలో ఉన్న హైదర్ కుంట గతంలో నిజాంసాగర్ గుత్ప లిఫ్ట్ కాలువ ద్వారా ఈ కుంటలోకి సాగునీరు వస్తుండే, ప్రస్తుతం ఫతేపూర్ గ్రామవాసులు కొందరు ఆ కాలువను పూడ్చడంతో హైదర్ కుంటలో నీరు లేక వెలవెలబోతుంది. ఒకప్పుడు సాగునీరుతో కళకళలాడేదని ఇప్పుడు కుంటలో నీరు లేక ఎడారిగా తయారైందని రైతులు వాపోయారు. ఒకప్పుడు ఈ కుంట విస్తీర్ణం దాదాపు 11 ఎకరాల వరకు ఉండేదని, ఎల్లప్పుడూ నీరు సమృద్ధిగా ఉండేది, ఇప్పుడు 4 ఎకరాల వరకు మాత్రమే ఉందని, చాలా వరకు కుంట భూభాగం కబ్జాకు గురిఅయిందని ఫిర్యాదు చేశారు. కాలువను తెరచి కుంటలోకి నీరు వచ్చే విధంగా చూడాలని, కబ్జాకు గురైన భూమిని రికవరీ చేసి తమకు ఎల్లప్పుడూ సాగునీరు అందే విధంగా చూడాలని తహసిల్దార్‌కు రైతులు కోరారు. కార్యక్రమంలో కడ్తాల్ పెద్ద రాజన్న, బోజిగొల్ల అంజయ్య, పొద్దె సురేష్, తోట చిన్నయ్య, చక్రి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నేడు సర్పంచులకు సన్మానం

ఎంపిడిఓ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సర్పంచులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ టీవీఎస్ గోపి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్తు కార్యలయం తరపున సన్మానం ఏర్పాటుచేసినట్టు పేర్కొన్నారు. ఎంపీపీ, జడ్పిటీసి, యంపిటిసి సభ్యులు, మండల అధికారులు, కార్యదర్శులు, మండల కార్యాలయ సిబ్బందితో వీడ్కోలు సమావేశం ఉంటుందని తెలిపారు.

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- ఛలో చెన్నైకి తరలిన ఎస్ఎఫ్ఐ బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చలో చెన్నైకి ఎస్ఎఫ్ఐ బృందం మంగళవారం తరలి వెళ్ళింది. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దక్షిణాది రాష్ట్రాలలో నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చలో చెన్నై పిలుపునకు తరలిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అనేక ఆత్మహత్యలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి జాతీయ విద్యా విధానం విపత్తుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం ప్రైవేటీకరణకు, కార్పొరేటికరణకు వత్తాసు పలుకుతుందని అన్నారు. అదేవిధంగా పి హెచ్‌డి స్కాలర్లకు వచ్చే స్కాలర్షిప్స్‌లలో కోతలు విధిస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది గలాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం కోసం అఖిలభారత స్థాయిలో 16 విద్యార్థి సంఘాలుగా ఈ ఉద్యమం చేపట్టాయని తెలిపారు. విద్యా రంగానికి వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మహేష్, దీపిక నాయకులు వేణు, జవహర్, సందీప్, బాపు రావు, సురేష్, పూజా, అభిషేక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



ఢిల్లీ వెళ్తున్న నాయకులు

స్టాఫ్ నర్స్‌గా కనక రజిత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండల కేంద్రానికి చెందిన కనక రజిత స్టాఫ్ నర్స్‌గా ఎన్నికైంది. రజిత గత 11 సంవత్సరాలుగా మండలంలోని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ పద్దతిలో స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వర్తిస్తుంది. గత ఏడాది ఆగస్టులో స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌లో ఆన్ లైన్ పరీక్ష రాయగా రెండు రోజుల క్రితం వెలువడిన ఫలితాల్లో 85శాతంతో జోన్ -2లో 61 వ ర్యాంక్ సాధించింది. తద్వారా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో ఎంపికై ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని లాల్ బహుదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహి స్తున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తన ఆర్డర్ కాపీ రజిత అందుకోనుంది. గ్రామానికి చెందిన రజిత స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం పొందిన పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమెన్స్ ఊషూలీగ్‌లో విజయ్ విద్యార్థి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కోయంబత్తూర్‌లో ఈనెల 18 నుండి 21 వరకు జరిగిన సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా, ఉమెన్స్ ఊషూలీగ్ వారు నిర్వహించిన పోటీల్లో మా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని యం. ఆకాంక్ష యాదవ్ పాల్గొని కాంస్య పతాకాన్ని సాధించి జాతీయస్థాయికి ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ అమృతలత యం. ఆకాంక్ష యాదవ్‌ను అభినందించారు



విద్యార్థిని అభినందిస్తున్న అమృతలత

అర్హులకు పథకాలు అందేలా చూడాలి

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

వివిధ శాఖల అధికారులు అర్హులైన ప్రజలకే పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పస్కా నరసయ్య అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ అధికారులు, రాజకీయ ఒత్తిళ్లకు తలగకుండా వారి విధులు సమర్థంగా నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందించాలని, నాయకులు పార్టీలను పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన ప్రజలకు వారు చేసిన పనులు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు. పట్టణ అభివృద్ధికి సమిష్టి కృషిగా పని చేద్దాం అని, ఇండ్లు లేని వారికి పెన్షన్‌లు రానివారిలో అర్హులను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను సూచించారు. జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు మాట్లాడుతూ పల్లె పగతి, ఇతర సంక్షేమ పథకాలతో ప్రజల జీవన విధానాలు మెరుగుపడ్డాయని అన్నారు. ఆలూరు సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, గోవింద్ పెట్, పిప్రి, చేపూర్ గ్రామాల ఎంపీటీసీలు యల్ల రాజ్ కుమార్, సమర సురేష్, బాల్ నర్సయ్య, మచ్చర్ల సర్పంచ్ గంజి నరసయ్య తదితరులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని తెలిపారు కార్యక్రమంలో జడ్పిటిసి మెట్టు సంతోష్ ,అంకాపూర్ ఎంపీటీసీ మహేందర్, ఎంపీడీవో, వ్యవసాయ, విద్యా వైద్య, పి ఆర్ ,అటవీ శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆర్టీసీ, విద్యుత్ అధికారులు శ్రీనివాస్, హరికృష్ణ, రాజ గంగారం, నిలేష్, మాధవి ,సమత, విష్ణువర్ధన్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

టీయూ బీఈడీ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్‌కు సన్మానం



వన్నెల్ దాస్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాలో బీఈడీ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్‌ను కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డాక్టర్ వి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలేజీని మరింత అభివృద్ధి స్థాయిలో నడిపిస్తానని, విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేస్తానని హామీ నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ ఆర్.కరుణాకర్, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. రవీందర్,సువర్చల, పోలపల్లి శ్రీకాంత్, హరిత, లింగమూర్తి, నవీన, నరేందర్, నరసింహారెడ్డి, నుశ్రత్, శోభ ప్రసాద్, నాగేందర్, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

వంద ఫీట్ల రోడ్డు మార్గాన్ని సర్వే చేయిస్తాం

- ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

100 ఫీట్ల రోడ్డు మార్గాన్ని సర్వే చేయిస్తామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. వినాయక్ నగర్ నుండి గాయత్రి నగర్, చంద్ర నగర్, రేడియో స్టేషన్, నాగారం. అక్కడినుండి ఖిల్లా మీదుగా బోధన్ రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన 100 ఫీట్ల రోడ్డును సర్వే చేయించి ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయించి బాధితులను ఆదుకుంటానని, సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని మాస్టర్ ప్లాన్ బాధితులకు హామీ ఇచ్చారు. నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ బాధితుల కమిటీ మంగళవారం ఎమ్మెల్యేను కలిశారు. 100 ఫీట్ల రోడ్డు మార్గం మూలంగా అనేకమంది పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డు పాలవుతారని, ఆ రోడ్డును మాస్టర్ ప్లాన్ నుండి తీసివేయాలని అర్బన్ ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 ఫీట్ల రోడ్డు మూలంగా నష్టపోతున్న వారందరితో, అధికారులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.



వినతిపత్రం అందజేస్తున్న రోడ్డు బాధితులు

నాళేశ్వర్ పాలకవర్గానికి సత్కారం



జీపీ పాలకవర్గానికి సన్మానం చేసిన బినోల సొసైటీ చైర్మన్, వీడీసీ సభ్యులు

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, వీడిసి సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ సరిన్ తో పాటు పాలకవర్గం ఒక కుటుంబంలాగా ఉంటూ గ్రామ ప్రజలకు సేవలందించారని, వారి సేవలకు ఉత్తమ పంచాయతీగా అవార్డు దక్కడం గ్రామ ప్రజలందరికీ గౌరవ ప్రదమని అన్నారు. అనంతరం పాలకవర్గానికి మెమోంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్యామల, వీడిసి సభ్యులు సురేష్, రాజేశ్వర్, సుధాకర్, నవీన్, కార్యదర్శి ప్రియాంక, కారోబార్ భుజంగరావు తదితరులు ఉన్నారు.

స్పర్శ లేని మచ్చలు ఉంటే వైద్యులను సంప్రదించాలి

- డిప్యూటీ డిఎంహెచ్వో రమేష్



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, తదితరులు

నవతెలంగాణ-ఆర్మూర్

శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని డిప్యూటీ డిఎంహెచ్వో రమేష్ తెలిపారు.. మహాత్మా గాంధీ వర్ధంతి, జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధి ఒక అంటువ్యాధి, ఇది దీర్ఘకాలిక సహవాసం చేసినవారికి చర్మం ద్వారా ఒకరి నుండి ఒకరికి అంటుతుందని తెలిపారు. ప్రస్తుతం మన భారతదేశంలో దాదాపుగా ఈ వ్యాధి సున్నా స్థాయికి నిర్మూలించబడిందని చెప్పారు. చర్మంపై పాలిపోయిన రాగి రంగులో స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి తగిన మందులు పొందగలరని అన్నారు. కార్యక్రమంలో పట్టణ మెడికల్ ఆఫీసర్ ఫాతిమా, కృష్ణమూర్తి, అంద్రూస్, సాయి, సంపత్, అనురాధ, కమల, రాజవ్వ ఆనంద, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని గౌరరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి గోపి ముదిరాజ్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇమ్మడి లక్ష్మి గోపి ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎన్ఆర్ జీఎస్ పథకంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 18 లక్షల నిధులు మంజూరయ్యాయని దానిలో భాగంగానే గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. దీనికి సహకరించిన గ్రామస్తులకు, పాలకవర్గ సభ్యులకు అధికారులకు, అనధికారులకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదా స్వామి వార్డు సభ్యులు లావణ్య లతా, మహిత, జమున, రమేష్, బండ పద్మ ఎం సాయిలు, పంచాయతీ కార్యదర్శి సుశీల, కారోబార్ రవి తోపాటు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళా సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఇమ్మడి గోపి లక్ష్మి, పాలకవర్గ సభ్యులు

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలువురు కార్యకర్తలు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆ నూతన కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

ఖండేభల్లూర్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సోషల్ అడిట్ గ్రామసభ



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని ఖండేభల్లూర్ జీపీలో సర్పంచ్ మహనంద శివరాజ్ దేశాయి అధ్వర్యంలో జాతీయ మహత్మగాంధీ ఉపాధిహామీలో భాగంగా మంగళవారం సోషల్ అడిట్ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిట్ అధికారులు మాట్లాడుతూ.. గ్రామంలో ఉపాధిహామీలో పని చేసిన కూలీలకు ఇంటికి వెళ్లి నేరుగా వారు చేసిన పనిదినాలు, అందిన డబ్బులు, ఇబ్బందులు, పనిచేయకుండానే డబ్బులు ఇస్తున్నారా..? అనే విషయాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేసి వివరాలను గ్రామస్తులకు చదివి వినిపించారు. ఏమైనా అభ్యంతరాలుంటే నేరుగా ప్రశ్నించి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ వీరేశం, జేపిఎస్ శ్రీనివాస్, ఆడిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ పాలకవర్గానికి సన్మానం



నవతెలంగాణ-వర్ని

మండలంలోని రుద్రూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుజాత నాగేందర్ మాట్లాడుతూ.. గ్రామానికి సర్పంచ్‌గా ఐదేళ్లపాటు కొనసాగిన ఇందూర్ చంద్రశేఖర్ సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అన్ని వర్గాల కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ వర్ధంతి

- నివాళులర్పించిన పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం

భిక్కనూర్ : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగర్తి భూమి రెడ్డి, పాల కేంద్రం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండలం కేంద్రంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి గాంధీతాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణతో పాటు సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, మురళి, సాయిలు, వెంకట్రాంరెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్ ఉన్నారు.

ఎల్లారెడ్డి (లింగంపేట్) : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీజి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నలక్ష్మణ్ గయాజుద్దీన్, చింతల శంకర్, అజార్ సురేందర్, సోమన్న, ఈశ్వర్ గౌడ్, గంగారెడ్డి, రఫిక్, రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగం, ఖాజా, మంజూరు, రామారావు, నవీన్, కాశీనాథ్, సంతోష్, సాజిద్, ప్రశాంత తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట్ : మైనార్టీ గురుకుల పాఠశాలలో గాంధీచిత్రపటానికి నివాళి..



దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలా ధ్యక్షులు అనంతరెడ్డి, నాయకులు రామస్వా మిగౌడ్, సీతారాం, మధు, తాటిపల్లి శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : సాలూర మండల కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహానికి ఎంపీపీ బుద్దె సావిత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధీ తాను నమ్ముకున్న అహింస సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారని, ఆయన ఆశయం అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుయ్యాన్ చంద్రకళ, గ్రామ పెద్దలు బుద్దె రాజేశ్వర్, వెంకట్ పటేల్, బుయ్యాన్ సురేష్, బుయ్యాన్ సురేష్, సొక్కం రవి, కల్లూర్ భాస్కర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటల పరిశీలన

- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మతుసంగెం, వంద్రికల్ గ్రామాలలోని మొక్కజొన్న, జొన్న, శనగ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొక్కజొన్న, జొన్న పంటలలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు ఉన్నట్టు గమనించారు. వీటి నివారణ కోసం కార్బోఫ్యురాన్ 3శాతం సిజి, గుళికలు 3కేజీలు ఎకరా మొక్కజొన్న పంట సుడులలో వేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.నరేష్, ఏఈఓలు షోయబ్ అహ్మద్, విఘ్నేష్, రైతులు పాల్గొన్నారు.

వైద్య సేవల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

- డిసిసి ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని తిప్పాపూర్, మోటాట్‌పల్లి, ఆరేపల్లి, తలమడ్ల, అంతంపల్లి, జంగంపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య సేవల కోసం రాజంపేట్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని వైద్యాధికారులు స్పందించి రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి తొలగించి భిక్కనూరు పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలపాలని ఎంపీటీసీ, సర్పంచులు కోరారు. అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి రాజంపేట్ పరిధిలో కలిపిన గ్రామాలను భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలిపే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లోని 12వ వార్డులో గల విజయమేరీ హైస్కూల్ వెనుకగల ప్రభుత్వఖాళీ స్థలంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఆ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. మంగళవారం కాలనీవాసులు ప్రభుత్వ స్థలం వద్దకు చేరుకుని మాట్లాడారు. కాలనీ యువకులు ఆటలు ఆడుకోవడానికి సరైన మైదానం లేక ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రభుత్వం క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు.

జీపీ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-బోధన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బోధన్ డిఎల్‌పిఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. సమ్మెకాలపు వేతనాన్ని చెల్లించాలని, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల మొదటి వారంలో జీతాలను ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల్లో 2023లో జూలై 6వ తేదీ నుంచి ఆగస్టు 8వ తేదీవరకు గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జీవో 60 ప్రకారం వేతనాలను పెంచి ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ నాయకులు జి.సీతారాం, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు రాజన్న, సింహాద్రి, లక్ష్మి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మెల్లకుంట తండాలో ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులను మంగళవారం జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఏర్పాటు చేయబోయే మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు వసురం గోవింద్ ఉన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-మద్నూర్

ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవగాహన కోసం మద్నూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డెమో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు కోసం నూతనంగా ఓటర్ కార్డులు పొందిన యువతీ, యువకులు ఓటు హక్కు అవగాహన కోసం డెమో కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యువ ఓటర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రానికి చెందిన కల రామచంద్రర్ అనే యువకుడు ఇటీవల ఆర్థిక పరిస్థితులు బాగాలేక అప్పులు అధికం కావడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ బాధిత కుటుంబానికి బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును మృతుడి తల్లి లక్ష్మికి అందజేశారు. రామ్ చందర్ మృతి బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు, పోచారం సర్పంచ్ కోల ఇంద్రకరణ్, సోషల్ మీడియా ఎడపల్లి మండల కన్వీనర్ సాయి, నాయకులు కటకం అరుణ్, తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో క్రెడా సభ్యుల చేరిక

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని క్రెడా సభ్యులు మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో డీసీసీ ప్రెసిడెంట్ కైలాస్ శ్రీనివాస్‌రావు, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో కామారెడ్డి క్రెడా అధ్యక్షుడు పిట్ల రాములు, ఉపాధ్యక్షులు చౌకి కోటేశ్వర్, దేవసేన పటేల్, కోశాధికారి భీమ్రాజ్, అల్లూరి మైపాల్, చెవిటి రవి, జానయ్య, దాసు, చిన్న, రావట్ల రాజేష్, మల్లు రెడ్డి, సదర్ నాయక్, సదాశివరావు, క్రెడా సభ్యులు, కాంగ్రెస్ పార్టీలో చేరరు. కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ పంతులు శ్రీనివాస్, కౌన్సిలర్ వంశీ, సుధాకర్‌రెడ్డి, గంపకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సన్నపల్లి (రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ కమిటీ భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేసింది. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రభు, సిబ్బంది సురేందర్, నాగరాజు, భారత్, ఆలయ పూజారులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన తిప్పాపూర్ సర్పంచ్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ సర్పంచ్ స్వామి మంగళవారం మాజీ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల తనిఖీ



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని బేగంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను మండల ఏపీఓ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన కూలీలకు పలు సూచనలు చేశారు. కూలీలు ప్రతి రోజు కొలత ప్రకారం పనులు చేస్తే ప్రతి ఒక్క కూలీకి రూ.250 వరకు కూలీ పడుతుందని తెలిపారు. అదేవిధంగా కూలీలు ఉపాధిహామీ పనులు చేస్తేనే వారికి హాజరు వేయాలని, పనికి రానివారికి హాజరు వేయవద్దని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.

కుక్కలకు 'ఆంటీ రాబిస్' టీకాలు

నవతెలంగాణ-భిక్కనూర్/మద్నూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ గ్రామంలో సర్పంచ్ జనగామ శ్రీనివాస్, మండల పశు వైద్యాధికారి దేవేందర్ జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా కుక్కలకు ఆంటీ రాబిస్ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం పశువైద్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. జంతువులపై ప్రేమ, జాలి చూపాలన్నారు. అతి భయంకరమైన రాబిస్ వ్యాధి కుక్కకాటు వలన మనుషులకు వస్తుందని దీని నివారణ కొరకు క్రమం తప్పకుండా రాబిస్ టీకాలను కుక్కలకు వేయించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని దాదాపు 20 కుక్కలకు రాబిస్ టీకాలను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జంతువులను హింసించొద్దు..

మద్నూర్ : జంతువులను హింసించకూడదని, జంతువుల సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పశువైద్యాధికారి తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పక్షోత్సవాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి టీకాలు వేశారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించారు. ఆ తర్వాత బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జంతువుల సంరక్షణ పట్ల అవగాహనా సదస్సును నిర్వహించి, క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా వైద్యాధికారితో పాటు అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ కె.సంజయ్‌కుమార్, డాక్టర్ రోహిత్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, మండల పశువైద్యులు డాక్టర్ బండివార్ విజయ్, పశువైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మద్నూర్ : కుక్కలకు టీకాలు వేస్తున్న అధికారులు

ఏదైనా తప్పుగా మాట్లాడితే మన్నించండి

- ఎంపీపీ రాజు దాస్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

గత ఐదు సంవత్సరాల కాలంలో ఏదైనా తప్పుగా మాట్లాడితే క్షమించాలని ఎంపిపి రాజుదాస్ అన్నారు. బుధవారం నాటికి సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కానున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జడ్పిటిసి ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలతో 25 గ్రామాల సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజుదాసు మాట్లాడుతూ.. సర్పంచ్‌లు బుధవారం నాటికి పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ఇప్పటివరకు ఏదైనా తప్పుగా మాట్లాడితే క్షమించాలని కోరారు. ఇకనుంచి కూడా తమ సహాయ సహకారాలు అందరి సర్పంచులకు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల సర్పంచ్‌లకు రావాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని మంజూరు చేసేలా చూడాలని ఆయన సభాముఖంగా కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో రఘు, ఎంపీఓ శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన సర్పంచ్‌లు

చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

- డిప్యూటీ తహసీల్దార్ నరేష్

నవతెలంగాణ-పిట్లం

కిరాణ హోటల్, వస్త్రాలయాలు, హార్డ్‌వేర్, జనరల్ స్టోర్, తదితర షాప్‌లలో చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవద్దని, లేని పక్షంలో శిక్షార్హులవుతారని డిప్యూటీ తహసీల్దార్ నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఏరియా ఎదురుగా గల చైనీస్ షాపును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చిల్డ్రన్స్ లేబర్ యాక్ట్ ప్రకారం మూడు నెలల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించనున్నట్టు తెలిపారు. అలాగే మళ్లీ పునరావృత్తం కాకుండా చూసుకోవాలని షాప్ యజమానిని ఆదేశించారు. అనంతరం స్థానిక ఎంఈఓకు ఫోన్ ద్వారా ఈ సమాచారాన్ని తెలుపుతూ బాలుడి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ద్వారా విద్యనభ్యసించేలా కృషి చేస్తూ, పాఠశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశాలు నిర్వహించి బాలబాలికల అభ్యున్నతికి పాటుపడాలని ఆయన సూచించారు.

కుష్టువ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

ప్రతి సంవత్సరం జనవరి 30న మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ వినయ్‌కుమార్ స్పష్టం చేశారు. మండలంలోని నీలా గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మైకోబాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వలన ఈ వ్యాధి సోకుతోందని ఆయన తెలిపారు. స్పర్శ లేని రాగి వర్ణపు మచ్చలుంటే ఈ వ్యాధి సోకుతుందని ఆయన అన్నారు. దీనికి మల్టీ డ్రగ్స్ అనే చికిత్స ద్వారా నయం అవుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌరాజీ లలితా రాఘవేందర్, ఉపసర్పంచ్ మార నాగభూషణం, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు చింతల శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్, ఇమ్రాన్ బేగ్, ఆరోగ్య కార్యకర్తలు సరోజా, శోభ, పాలకవర్గ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర సమర యోధుల దినోత్సవం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ, ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర సమరయోధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ నరేష్, సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కాగా ఆర్య సమాజ్ వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు, పడిగెల విజయ్‌కుమార్, ప్రసాద్, బాశెట్టి రాములు, కపిల్, పత్తి ప్రశాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ మీర్జా కలీం బేగ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 1నుంచి సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యుల పదవీ పూర్తి కానుండడంతో వారికి ఘనంగా సన్మాచినట్లు కార్యదర్శి జి.నవీన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవోళ్ల యోగేష్, కార్యవర్గ సభ్యులు శోభ, కళ్యాణి, నగేష్, ఈనా బేగం, ఖలీద్ బేగ్, బ్రదర్న బేగం, పార్వతి, షమీం బేగం, షబానా బేగం, ఫిరోజ్ బేగ్, అతిక్ బేగ్, ఎంపీటీసీ అసాద్ బేగ్, కోఆప్షన్ సభ్యులు యాదవరావు, దేవురావు, కాషా భాయ్, గ్రామ కార్యదర్శి నవీన్, కారోబార్ సాజిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

కుష్టు వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-ముప్కాల్



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో కుష్టు వ్యాధి రహిత దేశంగా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ బ్రమ్మదండి సువర్ణ, పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్, వార్డు సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భీంగల్



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం కలిశారు. మండలంలోని రహత్ నగర్ గ్రామానికి చెందిన మహేష్ కుమార్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేశాడని, దీని ఫలితంగా అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీగా నియమించడం అభినందనీయమని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు స్వామి, నరసయ్య, గోపాల్ నాయక్, అనంతరావు, రాజేశ్వర్ ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఉన్నారు.

జిజిహెచ్ఎస్‌టిడి కౌన్సిలర్‌ను అభినందించిన సూపరింటెండెంట్

నవతెలంగాణ-కంఠేశ్వర్



కౌన్సిలర్‌ను అభినందిస్తున్న సూపరింటెండెంట్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 55 సుఖ వ్యాధుల పరీక్ష కేంద్రాలలో ఎస్టిడి క్లినిక్ 2023-24 వార్షిక సంవత్సరానికి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్‌లో ఉన్న సుఖ వ్యాధుల పరీక్షా కేంద్రం (ఎస్.టి.డి క్లినిక్) మొదటి స్థానంలో ఉన్నందున టిఎస్ఎసిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి ఐఏఎస్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు ప్రశంసా పత్రంను జి జి హెచ్ ఎస్టిడి కౌన్సిలర్ కే వరలక్ష్మి అందుకున్నారు. అందుకుగాను డాక్టర్ ప్రతిమ రాజ్ సూపరింటెండెంట్ చర్మవ్యాధుల విభాగానికి చెందిన వైద్యులను కౌన్సిలర్ వరలక్ష్మిని అభినందించారు.

భారతి నృత్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని భారతి నృత్యానికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ప్రశంసలు పొందినట్లు నాట్య గురువు సరోజ సుధీర్ మంగళవారం తెలిపారు. ఇటీవల సిద్ధ నాట్య కళ సమితి ఆధ్వర్యంలో నాదం -2 ద్వారా శ్రీ రామదాసు కీర్తనలు తీసుకొని అయోధ్య రామయ్యకు నవరత్న మాలిక అనే థీమ్ తో ఉప్పల్ శిల్ప కళా వేదిక ద్వారా ప్రదర్శన ఇవ్వడం జరిగింది అని తెలిపారు. వివిధ కళ సంస్థలతో పాటుగా గురువుల ప్రదర్శన ప్రత్యేకంగా నిలించిందని అన్నారు.

నేడు మహారాణి శీలం జానకీబాయి విగ్రహం, గ్రంథాలయం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లిలో మహారాణి శీలం జానకీ బాయి విగ్రహవిష్కరణ, గ్రాంథాలయంను బుధవారం ప్రారంభో త్సవం చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలు విజయ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 10:30 కు సిర్నాపల్లి గడి ఆవరణలో సిర్నాపల్లి సంస్థానాధీశరాలు శీలం జానకీబాయి



విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం, గడిలోని మొదటి అంతస్తులో గ్రంథాలయం ప్రారంభం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్, డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఇందల్‌వాయి సబ్ ఇన్‌స్పెక్టర్ మహేష్ వస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతి పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటి, గ్రామ ప్రజలు, యువకులు అందరూ కలిసి కట్టుగా ఈ కార్యక్రమంలో చేపడుతున్నామని అన్నారు.

వర్ధంతి సభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మాక్లూర్

ప్రగతిశీల యువజన సంఘం నిజామాబాద్ జిల్లా తొలి కన్వీనర్ కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 33 వర్ధంతి సభలను ఈ నెల 31 న జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన జరపాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ పిలుపునిచిందని మాజీ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు దేషెట్టి సాయిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బొర్గం గ్రామంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ యువజన సంఘాలు ఏర్పాటు చేసి గుట్కా, మట్కా మందులకు వ్యతిరేకంగా యువకులను కూడగట్టి ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. గుట్కా ఉద్యమం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి గుట్కా అమ్మకాలను బంద్ చేయించిన ఘనత ప్రగతిశీల యువజన సంఘానికి దక్కిందన్నారు.


గూడ్స్ రైలు ఢీకొనడంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జాన్కంపేట్ రైల్వే గేట్ వద్ద గూడ్స్ రైలు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై సాయి రెడ్డి మంగళవారం తెలిపారు. రైల్వే ఎస్సై సాయి సాయి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు 40-45 సంవత్సరాలు జనకంపేట-బోధన్ రైల్వే స్టేషన్ల మధ్యగల జానకంపేట్ రైల్వే గేటు దగ్గర గూడ్స్ రైలు ఢీకొని గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రైల్వే పోలీసులు తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. మిగతా వివరాలకు 8712658591 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. అదేవిధంగా మృతుని వివరాలు తెలిస్తే రైల్వే హెడ్ కానిస్టేబుల్ హన్మండ్లు 9440999341కు సంప్రదించాలని రైల్వే ఎస్సై పేర్కొన్నారు.

అర్బన్ పార్కును సందర్శించిన జెంటిల్ కిడ్స్ విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా బాలబాలికలను అడివి మామిడిపల్లి దగ్గర చిన్నపూర్‌లో గల అరణ్య అర్బన్ పార్క్‌కి మంగళవారం సందర్శిం చారు. అటవీ అధికారులతో పిల్లలకు అడవిలోగల వివిధ రకాల చెట్ల జాతుల గురించి వాటి ప్రాముఖ్యత , ఉపయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై మచ్చేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సైబర్ నేరాల గురించి ఎస్సై మచ్చేందర్‌రెడ్డి మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఈ రోజుల్లో ఫోన్ల వాడకం అధికం అయిందని, ఇదే అదును చేసుకుని సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, వారి వలలో పడి డబ్బులు పోగొట్టుకోవద్దని అన్నారు. సైబర్ నేరాల వల్ల మోసపోకుండా మహిళలు గ్రామస్థాయి, డ్వాక్రా సంఘ సమావేశాల్లో చర్చించుకోవాలని అన్నారు. గంజాయి, మద్యం వల్ల చాలా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ఇలాంటి వాటిని మొగ్గలోనే తుంచివేయాలని మహిళలను కోరారు. కార్యక్రమంలో ఎంపీఎం శ్యామ్, సీసీలు సంతోష్, నవీన్, అకౌంటెంట్ సుప్రియ, గ్రామ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల్లారా.. సంస్కారం నేర్చుకోండి

- కేటీఆర్.. నీకు సంస్కారం ఉందా!
- బీజేపీ రాముడు పేరుతో ఓట్లు అడిగే కుట్ర
- ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉంటా
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేటీఆర్.. నీకు సంస్కారం ఉందా..ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని కాలిగోటికి సరిపోవు అని వ్యాఖ్యానిస్తావా.. ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా.. సంస్కారం నేర్చుకోండి ముందు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురు దాడి చేస్తారు జాగ్రత్త అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్ వాయి మండలంలోని మారుమూల గ్రామమైన గౌరారం గ్రామంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో హాజరై ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి ముదిరాజ్, ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ అధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాముడి పేరుతో జపం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుందని, బిజెపి పుట్టక ముందు నుండే ప్రతి ఇంట్లో ఉన్న రాముడికి పూజించేవారని దీనిలో ప్రత్యేకత ఏముందని ప్రశ్నించారు. రామరాజ్యం పేరిట డ్రామాలు ఆడడం ఆపాలని, ప్రజలు అమాయకులు కారని పేదలకు నిరుపేదలకు కావాల్సింది చేయక రామజపం చేయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కేసీఆర్ కుటుంబ సభ్యులు దోపిడికి పాల్పడ్డారని, అభివృద్ధి శూన్యమని అన్నారు. గౌరారం ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చారని తను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడానికి వచ్చానని అన్నారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించడానికి తాను కృషి చేస్తానని, 180 సర్వే నంబర్‌లోగల భూమిని రీసర్వే చేయించి పేదలకు, రైతులకు పంపిణీ చేసి పట్టాలు అందించే ప్రయత్నం చేసి సహకరిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకున్నా టిఆర్ఎస్ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని రాజకీయ అనుభవం ఉందని చెబుతున్న కేటీఆర్ కూడా దుర్భరమైన భాష వాడుతున్నారని, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో మానసికంగా మెదడు అదుపుతప్పి ముఖ్యమంత్రిపై దురుసుగా వ్యాఖ్యలు చేస్తున్నారని. ఈ పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేసి సుపరిపాలన అందిస్తామని అన్నారు.గ్రామంలోని సమస్యలను సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి గోపి ముదిరాజ్, మాజీ మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ సంతోష్ రెడ్డిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. డ్రైనేజీలు, కల్వర్టులు, రహదారులు, గ్రామంలో కమ్యూనిటీ భవనాలు, డబుల్ రోడ్డు నిర్మాణం తదితర వాటిని ఒక్కటొకటిగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్ల క్రితం నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే వెనుకడుగు వేశారని గ్రామపంచాయతీ గ్రామ ప్రజలందరిదని ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. అంతకుముందు గ్రామపంచాయతీ పాలకవర్గం కు ప్రశంస పత్రాలను అందజేశారు. వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇందల్ వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,

బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు ఎల్ ఐ సి గంగాధర్, డిసిసి డెలిగేట్ సుధాకర్, మహిళా అధ్యక్షురాలు జంగిలి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ గోద స్వామి, ఎన్ఎస్‌యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్, కర్ప మోహన్, కరుణాకర్, గౌరారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

గ్రామాల్లో రాజకీయ కక్షలు, గొడవలు ఉండొద్దు

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

గ్రామాల్లో ప్రజలు రాజకీయ కక్షలు, గొడవలు పెట్టుకోవద్దని, ఎన్నికల ముందే రాజకీయం తరువాత అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాలని ఆర్మూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. తాను రాజకీయాలకు కొత్త అని అన్నారు. స్థానిక ప్రజలు బిక్కు బిక్కు మంటు భయంతో జీవిస్తున్నారని, జిల్లా జెడ్పీ చైర్మన్ సైతం స్వంత గ్రామానికి వెళ్లే పరిస్థితి లేదని ఇలాంటి పరిస్థితి నేడు ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఇక నుంచి ఎవ్వరికీ భయపడవద్దని, ఎవ్వరికీ నచ్చిన పార్టీలో వాళ్ళు వెళ్లవచ్చని సూచించారు. వారం రోజుల్లో 25 నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించి, మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ఒకే రోజు ప్రారంభిస్తామని తెలిపారు. దళిత బంధు పథకంలో ధనిక దళితునికి కాకుండా బీద దళితునికి అందేలా చూడాలని అధికారులకు, నాయకులకు సూచించారు. డబుల్ బెడ్ రూం ఇల్లు పథకంలో ఇల్లు లేనివారికే అందిస్తామని అన్నారు. ముందుగా మాదాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ డీ. విఠల్ రావు, ఎంపిపి ప్రభాకర్, కార్పొరేటర్ రాయ్ సింగ్, తహశీల్దార్ షబ్బీర్, ఎంపీడీఓ క్రాంతి, అర్ఐ షఫీ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యూ డైట్ కాలేజీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో పిడిఎస్యు కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సమావేశానికి పిడిఎస్యు నగర అధ్యక్షులు ఎస్కే అషర్ అధ్యక్షత వహించగా వక్తగా వచ్చిన పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీ హెచ్ కల్పన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి పేదలకు ఉచిత నాణ్యమైన విద్యను అందించాలన్నారు. భగత్ సింగ్, జార్జిరెడ్డి, జంపాల, రంగవల్లి, శ్రీపాద, శ్రీహరిల పోరాటాల స్ఫూర్తిని కొనసాగిస్తూ నేటి విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. స్కాలర్షిప్స్, రీయింబర్‌సమెంట్, మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉన్న అన్ని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

పిడిఎస్యు డైట్ కళాశాల అధ్యక్షులుగా తరుణ్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్, ఉపాధ్యక్షులుగా రోషన్, సంజన, సహాయ కార్యదర్శులుగా విషిత, మహేష్, సభ్యులుగా జర్నీన్ బేగం, స్పందన, సానియా, పర్వీన్, విషిత, వైష్ణవి, ఖతీజ, పి. తరుణ్ ,భోజన్న, సుకుమార్‌ను ఎన్నుకున్నారు.

గాంధీకి ఘన నివాళులు



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ భవన్ నందు గాంధీ చిత్రపటానికి,. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు మంగళవారం అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం రావడంలో గాని మహాత్మా గాంధీ పాత్ర కీలకమైందని, విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను, వస్తువు వాడాలని సూచించిన వ్యక్తి అని అన్నారు. ఇప్పటి పాలకులు నెహ్రూ, గాంధీల సేవలను ప్రజలకు తెలియకుండా చూడాలని చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ పిసిసి కార్యదర్శి రాంభూపాల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్,సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,నగర మహిళా అధ్యక్షురాలు రేవతి,నగర ఎస్సీ అధ్యక్షులు వినయ్,మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. జయ్‌రామ్ ఆధ్వర్యంలో మహనీయులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమిషనర్ జయ్ రామ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం మహనీయులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పనంగా పెట్టి పోరాడి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించామన్నారు. ప్రొబెషనరి ఐపిఎస్, బి. చైతన్య రెడ్డి, పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ, ఆఫీస్ సూపరింటెండెంట్లు, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సిసిఆర్‌బి సిబ్బంది హాజరయ్యారు.

సుందరయ్య కాలనీ సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-ఆర్మూర్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పట్టణంలోని యానం గుట్ట సుందరయ్య కాలనీ సమస్యలు పరిష్కారం చేయాలని మంగళవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్టు సిపిఎం నాయకులు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సిపిఎం నాయకులు కలసి యానం గుట్ట సుందరయ్య కాలనీ సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొదటి వారంలో యానం గుట్టను సందర్శిస్తానని, అక్కడ పరిస్థితి నీకు తెలుసుకొని అధికారులతో మాట్లాడతానని తెలిపారు. డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. యానం గుట్ట సుందరయ్య కాలనీ ఒకసారి సందర్శించాలని అక్కడ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కృతాడు ఎల్లయ్య, డివిజన్ కమిటీ సభ్యులు భూమన్న, నవీన్ భాయ్, సాజిద్ ఖాన్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్ ఫోన్‌నెంబర్ కేటాయింపు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఏర్పాటైన అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ నెంబర్లు కేటాయించారని మంగళవారం ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ జే. మధుసూదన్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక కేంద్రం ఫోన్ నెంబర్ 8712685797, ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ 8712685798 కేటాయించారని పేర్కొన్నారు. ప్రజలు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సంప్రదించాలని ఆయన తెలిపారు.

సీఐగా శ్రీధర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-నందిపేట్



సి ఐ లకు పోస్టింగ్ లు ఇచ్చిన నేపథ్యంలో నందిపేట్ రూరల్ సి ఐ గా శ్రీధర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కామారెడ్డి డిసిఆర్‌బి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్మూర్ రూరల్ పరిధిలో అన్ని గ్రామాల్లోని ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

మున్సిపల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నోటీసు అందజేస్తున్న నాయకులు

ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐటీ యూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూ సీ సంఘాల బాధ్యులు ఏ.రమేష్ బాబు, ఎం.సుధాకర్, పి.నర్సింగ్ రావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీలో మున్సిపల్ కార్మికులకు నెలకు 21వేలు ఇతర అలవెన్సులతో ఐదు వేలు మొత్తం కలిపి చెల్లిస్తుంటే, మన రాష్ట్రంలో మాత్రం 15600 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎన్ఎంఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ వర్కర్లకు ఇస్తున్న సౌకర్యాలను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా కల్పించాలన్నారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ల నాయకులు కే.భూపతి, డి.కిరణ్, హన్మండ్లు, మదారి, యశ్వంత్, భూమయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్, హరీష్ రావు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

- కేసీఆర్ ఖజానా ఖాళీ చేసిండు
- బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు..
- రైతులు కూరగాయలు, పాడి పశువుల పెంపకంపై దృష్టి పెట్టాలి
- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ- నవీపేట్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

కేటీఆర్, హరీష్ రావు ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని అభంగపట్నం, మట్టయ్య ఫారం, మద్దేపల్లి, గ్రామాల్లో నూతన జీపి భవనాలను మంగళవారం సర్పంచ్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పుడే ఓపిక లేక కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. తాగుబోతు కేసీఆర్ ఖజానా ఖాళీ చేసిండని, బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో భవిష్యత్తు లేదని విమర్శించారు. లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి గతంలో చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ లు, మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ లాంటి అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తుందని అన్నారు. అబ్బపూర్ తాండా జగదంబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు కూరగాయలు, కొత్తిమీర లాంటి పంటలపై దృష్టి పెట్టాలని అలాగే పాడి పశువులు పెంచాలని కోరారు. ప్రభుత్వం ద్వారా విజయ డైరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, దానివల్ల రైతులతో పాటు ప్రజలకు నాణ్యమైన పాలు లభిస్తాయని అన్నారు. గ్రామాల్లో విద్య పటిష్టతకు కృషి చేయాలని, దానికి కావలసిన పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు సైతం నిర్లక్ష్యం వహించకుండా మంచి విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. యంచ, నందిగాం గ్రామాలను సందర్శించి ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇందూర్ హరీష్, సర్పంచ్ లు రమాదేవి, రాము, రేణుక రవి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజేందర్ కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, కిషన్ రావు, సాయి రెడ్డి, సంజీవరెడ్డి,కిరణ్, పెద్దన్న నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం జనవరి 31, 2024 www.navatelangana.com

చారిత్రక పరిశోధకులు యాదవరావుకు సన్మానం



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన యాదవరావు జాతీయస్థాయిలో చారిత్రక పరిశోధకులుగా అవార్డును అందుకోవడం తమ అదృష్టమని సర్పంచ్ మీర్జా కలీం బేగ్, ఉపసర్పంచ్ దేవోల్ల యోగేష్‌లు పేర్కొన్నారు. వీడ్కోలు అభినందన సభలో వారిని ఘనంగా శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. చారిత్రక పరిశోధనలో అవార్డును పొందిన యాదవరావు తమ గ్రామానికి గర్వకారణమని వారు స్పష్టం చేశారు. వారి వెంట స్థానిక నాయకులు గౌస్, గంగాధర్, రాము, గ్రామ కార్యదర్శి జి.నవీన్, కారోబార్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

నీలా గ్రామపంచాయతీ పాలకవర్గ వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 1న పదవీ విరమణ చేయనున్న సర్పంచ్ గౌరాజీ లలితా రాఘవేందర్‌తో పాటు, పాలకవర్గ సభ్యులకు గ్రామ కార్యదర్శి బి.రాణి, వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉపసర్పంచ్ మార నాగభూషణంతోపాటు, పాలకవర్గ సభ్యులు షేక్ మసీద్, లావోల్ల ప్రమీల, ఎండి ఫయాజ్ ఖాన్, మారాపోసాని, జరీనా బేగం, గైని చిన్నసాయిలు, బి.శ్రీనివాస్, బేబీ బేగం, ఇనాయత్ బి, గౌరాజి లక్ష్మి, కట్ట సరళ, ఈశ్వరి, ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి బి.రాణి, కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల్లో పొరపాట్లు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు మూడు దఫాలలో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపరింటెండెంట్లకు, శాఖపర అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, ఆ శాఖ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 1 నుండి 15 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుంచి 1 గంట వరకు మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహింపబడతాయని ఇందుకు సంబంధించి అందజేసిన మార్గదర్శకాల మేరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 14 వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు కామారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడలలో 50 కేంద్రాలలో నిర్వహించనున్నామన్నారు. పరీక్షా కేంద్రాలలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, వాటి నిఘాలో పరీక్షా పేపర్లు ఓపెన్ చేయాలన్నారు. నిబంధనల మేరకు ఓ.ఎం.ఆర్. షీట్ విద్యార్థులకు అందజేస్తూ హాజరు రికార్డ్ చేయాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్, మానవ తప్పిదాలు జరగకుండా చూడాలని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల చుట్టూ పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షాక్ సలాం, ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు శ్రీనాథ్, నాగేశ్వరయ్య, చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి యోధులు చిరస్మరణీయులు..

దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్యఫలంగా మనం నేడు స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని, ఈ సందర్భంగా వారి చిరస్మరనీయ సేవలు స్మరించుకొని, వారి ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. సహాయనిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసా మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు, వారి త్యాగాలను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించుటకు ప్రతి ఏటా సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల ఆత్మ శాంతికై అధికారులు, ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. సరిహద్దులులేని అఖండ భారతదేశ నిర్మాణానికి ఆనాటి మహావీరులు ఐక్యతతో పోరాడి ప్రాణత్యాగం చేశారన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి, సామాజిక స్వేచ్ఛ కావాలనే దృఢ సంకల్పంతో 1905 కాలంలోనే యువత అంకితభావంతో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, వారి త్యాగాలను ముందుతరాలకు తెలియజేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నవతెలంగాణ-మద్నూర్

యాసంగిలో సాగుచేసిన వరి పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓ సమ్రిన్‌తో కలిసి డోంగ్లి మండలంలోని మదన్‌హిప్పర్గ గ్రామ శివారు ప్రాంతంలో సాగుచేసిన వరి పంటను పరిశీలించారు. వరి పంటపై కాండంతొలుచే, రెక్కల పురుగులు గమనించినట్లు వివరించారు.

రెండు సొసైటీల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి ప్రాథమిక సహకార పరపతి సంఘంను జిల్లా వ్యవసాయ అధికారి జే.భాగ్యలక్ష్మి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఏ.ఏ.ఓ ప్రజాపతి తెలిపారు. అడ్లూర్ ఎల్లారెడ్డిలో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అడ్లూర్ ఎల్లారెడ్డి, మర్కల్, కుప్రియాల్ ఎరువుల గోదాములను తనిఖీ చేశారు. ఎరువులను ఈపిఓయస్ మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు. ఎరువుల ధర కంటే ఒక్క పైసా కూడా ఎక్కువగా అమ్మవద్దని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ అప్‌డేట్ ఉండాలని సూచించారు . స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రసీదులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో దేవేందర్, భరత్, బైరేష్, గాయత్రీ షుగర్ రాందాస్, శ్రీనివాస్, గంగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

- ఎంఈవో దేవీసింగ్



విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యాధికారి

నవతెలంగాణ-పిట్లం

విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందించాలని మండల విద్యాధికారి దేవిసింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల రూమ్‌తాండ, హస్నాపూర్, మార్దండ, కంబాపూర్, ప్రాథమికోన్నత తిమ్మానగర్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య బోధనలో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని అన్నారు. అనంతరం పాఠశాలల రికార్డులు పరిశీలించి, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, బాల రాజయ్య, ఉపాధ్యాయులు ప్రేమల, శ్రీనివాస్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చూడాలి

- సభాదృష్టికి తీసుకొచ్చిన సర్పంచ్‌లు
- ధన్యవాదాలతో ముగిసిన సర్వసభ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

తమ గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని పలువురు సర్పంచ్‌లు సభా దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ధన్యవాదాలతో సమావేశం ముగిసింది. ఎంపీపీ గాల్‌రెడ్డి అధ్యక్ష వహించిన సమావేశంలో సర్పంచుల పదవీకాలంలో జరిగిన పనులు, చేసిన అభివృద్ధిని గుర్తుచేసుకొని సహకరించిన అధికారులకు సర్పంచులు ధన్యవాదాలు తెలిపారు. మిషన్ భగీరథ జంగంపల్లి, భాగిర్థిపల్లి, రామేశ్వర్‌పల్లి గ్రామాలలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచులు అధికారులను కోరారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా నీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అనంతరావు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించారే కానీ పంపిణీ చేయని కారణంగా నిరుపయోగంగా ఉన్నాయని పంపిణీ చేయని గ్రామాలలో త్వరగా పంపిణీ చేయాలని సర్పంచ్‌లు కోరగా విద్యుత్, మంచినీటి సౌకర్యాలు, ఇతర సమస్యలు పరిష్కరించిన తర్వాత పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తిప్పాపూర్, మోటాట్‌పల్లి, అంతంపల్లి, జంగంపల్లి ఆరోగ్య కేంద్రాలను రాజంపేట్ పరిధి నుంచి తొలగించి భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలపాలని ఎంపీటీసీ, సర్పంచులు కోరగా గ్రామపంచాయతీ నుంచి వినతిపత్రాన్ని అందజేస్తే ప్రభుత్వం, జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ హామీనిచ్చారు. సొసైటీ నిధుల నుంచి నూతన భవనాలు నిర్మిస్తున్న స్థలం వద్ద 33/11 కేవీ విద్యుత్ తీగలను తొలగించాలని అధికారులను కోరినా పట్టించుకోవడంలేదని, విద్యుత్ తీగలను మార్చడానికి డిడి చెల్లిస్తే మార్చనున్నట్టు విద్యుత్ ఏఈలు తెలిపినట్లు సొసైటీ చైర్మన్ భూమయ్య సభాదృష్టికి తీసుకువచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ తీగలను, పోల్స్‌ను మార్చడానికి తమకు ఎలాంటి అధికారం లేదని బదిలీ చేయడానికి డిడి చెల్లిస్తే మార్చడం జరుగుతుందని తెలపగా ఎంపీపీ చొరవ తీసుకొని చిన్న చిన్న సమస్యలను విద్యుత్ అధికారులే పరిష్కరించాలని, ప్రజల కోసం జరుగుతున్న పనులలో విద్యుత్ అధికారులు సహకరించాలని సూచించారు. పశు వైద్యసబ్సిడీతో కూడిన స్కీములు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ స్కీములకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సర్పంచుల సహకారంతో జిల్లాలోనే మండలంలోని 18 గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు, 100శాతం పనులు పూర్తిచేసిన గ్రామం భిక్కనూరు మండలమేనని పనులు పూర్తి చేయడానికి సహకరించిన సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ కాలం ముగుస్తున్న సర్పంచులకు ఎంపీటీసీ చంద్రకాంత్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి మెమోంటో అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివ ప్రసాద్, వైస్ ఎంపీపీ యాదగిరి, డిప్యూటీ ఇరిగేషన్ ఈఈ, భిక్కనూర్ మండల స్పెషల్ ఆఫీసర్ సుష్మారెడ్డి, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌డిఎస్ సమావేశం



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ సుజన్‌కుమార్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సుజన్‌కుమార్ హెచ్‌డిఎస్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ రాజుదాస్, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరం ఉన్న సదుపాయాలపై చర్చించినట్లు తెలిపారు. స్టేషనరీ, శానిటేషన్, ప్లంబింగ్, ఎలక్ట్రిక్ తదితర అంశాలపై చర్చించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు వంజరి సునీత, కిచ్చయ్యగారి సునీత, ఎంపీడీవో రఘు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చెత్త

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తాడ్వాయి



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండడంతో పాటు అధికారులు మధ్యాహ్న భోజనం చేసిన ఇస్తారులను కిటికీ ద్వారా బయటకు పడేయడంతో అక్కడ కుప్పగా తయారైంది. అధికారులే ఇలా చేస్తే ఎలా ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజలకు పరిశుభ్రత గురించి చెప్పే అధికారులు ఇలా అపరిశుభ్రత చేయడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు చూస్తూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెత్తను చెత్తకుండీలు ఏర్పాటు చేసి చెత్తకుండీలో మాత్రమే వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కమిటీలతో కాలయాపన చేయకుండా ఫ్యాక్టరీని తెరిపించాలి

- కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి కార్యాచరణ ప్రకటించడం అభినందనీయమని, కానీ కమిటీలు వేస్తూ కాలయాపన చేయడం సరికాదని నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు కుమారస్వామి, ఉపేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా కమిటీలు వేసి కాలయాపన చేశారు తప్పా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని తెలిపారు. దాంతో 2015 నుంచి నేటి వరకు కార్మికులకు బకాయి వేతనాలు కూడా ప్రభుత్వాలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2016లో షుగర్ ఫ్యాక్టరీలను కోఆపరేటివ్ విధానంలో నడిపిస్తామని అప్పటి సీఎం కేసీఆర్ రైతులను, అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిని ఆదేశించారని, మహారాష్ట్ర కోఆపరేటివ్ ఫ్యాక్టరీలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరారని, వెళ్లి వచ్చిన రైతులు తాము నడపలేమని పోచారం శ్రీనివాసరెడ్డికి నివేదిక ఇచ్చారని, కేసీఆర్ కూడా కావాలని కాలయాపన చేశారని పేర్కొన్నారు. కావున దయచేసి కమిటీలతో కాలయాపన చేయకుండా చిత్తశుద్ధితో తొందరలో ఫ్యాక్టరీని పునరుద్ధరణ చేసి, కార్మికులకు లేఆఫ్ అయినప్పటి నుంచి నేటివరకు జీత భత్యాలు ఇచ్చి, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

చిన్న పిల్లలకు ఫోన్లు ఇవ్వొద్దు



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్సై

నవతెలంగాణ-సదాశివనగర్

చిన్నపిల్లలకు ఫోన్‌లు ఇవ్వవద్దని ఏఎస్ఐ నర్సయ్య తెలిపారు. మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో మంగళవారం ప్రయాణికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సులో ప్రయాణం చేసేటప్పుడు కలిసి మెలిసి ప్రయాణం చేయాలని తెలిపారు. చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం నేరమని వివరించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఏమైనా సమస్యలుంటే 1930 డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సాయిలు, దేవరాజు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం గ్రామంలో మంగళవారం సాయంత్రం కరెంట్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మేడికింది లక్ష్మయ్య (38) తన సొంత పొలంలో మిషన్ ద్వారా గడ్డి కోస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో గమనించిన కుటుంబ సభ్యులు నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ దావాఖానకు తరలించారు. కాగా లక్ష్మయ్య అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనకు సంబంధించి ట్రాన్స్కో అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపిక



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన నీరడి గంగలక్ష్మి ఆలియస్ మానస స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం స్టాఫ్‌నర్స్ ఉద్యోగాల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఉద్యోగం రావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

సుద్దులంలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని సుద్దులం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ ఉచిత పశువైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గోపు సాయిలు, ఉపసర్పంచ్ తోట రాధిక శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కవిత పాల్గొని గోమాతకు ప్రత్యేక పూజలు చేసి ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సురేష్ కుమార్ రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం పశుపోషణ కోసం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు బ్యాంకు ద్వారా ఇప్పిస్తుందని వివరించారు. పశువులు ఉన్న రైతులు ప్రతి ఒక్కరు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ గోపు సాయిలు, ఉపసర్పంచ్ రాధిక శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రభుత్వం పాడి రైతులకు అందజేస్తున్న ఉచిత మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రుద్రూర్ పశు వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్, ట్రైనీ డాక్టర్లు అభిషేక్, రాజేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి, వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి మంజుల, వెటర్నరీ అసిస్టెంట్ సుధీర్‌గౌడ్, కొత్తపల్లి గోపాలమిత్ర రాము, కోడిచెర్ల గోపాల మిత్ర నగేష్, హంగర్గ ఫారం గోపాల మిత్ర రియాజ్, గ్రామస్తులు ఈశ్వర్, తోట సాయికుమార్, శంకర్, సురేష్ పటేల్, శ్రావణ్, నరేందర్, గోవింద్, మానిక్‌రావు పటేల్, పరబయ్య తదితరులు పాల్గొన్నారు.




పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

జెసిబి, టిప్పర్లు సీజ్

నవతెలంగాణ-వర్ని

మోస్రా మండలం పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా మొరాన్ని తరలించడంతో ట్రాన్స్‌ఫోర్ట్ అధికారులు మంగళవారం పక్క సమాచారంతో దాడులు జరిపారు. ఈ దాడులలో నాలుగు టిప్పర్లు, జెసిబిని సీజ్ చేశారు. అలాగే 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.



సీజ్ చేసిన టిప్పర్లు

ఆరోగ్య సంరక్షణ.. బాధ్యత

నవతెలంగాణ-రాజంపేట్

ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వైద్యురాలు విజయ మహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సుమారు 71 మంది మహిళలు తమ ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ల్యాబ్‌లో రక్త పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేసినట్టు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యురాలు

బంజారా గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీఓ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని బంజారా గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీఓ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న నర్సరీపై ప్రత్యేక చూపాలని పంచాయతీ కార్యదర్శి మమతకు సూచించారు.

అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న మధుసూదన్ శర్మ



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన బ్రహ్మ శ్రీ జోషి మధుసూదన్ శర్మ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను అమెరికా, మలేషియా, కెనడా, శ్రీలంక, సింగపూర్ ఆస్ట్రేలియా తదితర దేశ విదేశాలలో తన వేద విద్యను ప్రదర్శించి 250కి పైగా నూతన దేవాలయముల ప్రతిష్టాపనలు నిర్వహించి ఎందరో విద్యార్థులకు ఉచితంగా వేద విద్యను నేర్పించడం ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రుల చేతుల మీదుగా దేశస్థాయి, రాష్ట్రస్థాయి అవార్డులను స్వీకరించి నందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా స్వర్ణ కంకణం బహూకరించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నిరాహార దీక్షల్లో తనవంతు పాత్ర పోషించినందుకు మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా లోకేశ్వరంలో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరుమీద ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతి అవార్డును ప్రదానం చేశారని అన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు ఎంపీడీవో రాధా సుకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

3న చలో ఢిల్లీని విజయవంతం చేయండి

- టీయూ పీడీఎస్‌యూ




బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న టీయూ పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని ఫిబ్రవరి 3 న ఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు చలో ఢిల్లీ బ్రోచర్స్ ను విడుదల చేశారు.అనంతరం జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ నూతన విద్యావిధానం (2020) తో అకాడమిక్ స్ట్రక్చర్ మారి విద్యార్థులు ఈ విధానానికి అలవాటు పడలేక చదువులు మధ్యలో ఆపవేసే ప్రమాదం ఉందన్నారు. నాలుగు సంవత్సరాల డిగ్రీ లో డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ధర్నాలో మేధావులు టీచర్లు ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీయూ పిడిఎస్‌యూ కార్యదర్శి జయంతి కమిటీ సభ్యులు రవీందర్, అక్షయ్, ఆకాష్, మోహిత్, వంశీ రామకృష్ణ, ప్రవీణ, వివేకా వర్ధిని, నవ్య, రేణుక, ,తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీని కలిసిన నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి



ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి మంగళవారం శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చాలు, మొక్కను అందజేసి శుభ కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడు తూ.. ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన షబ్బీర్ అలీ ప్రజలకు మరింత చేరువై, అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తారని అన్నారు.



కమ్మర్‌పల్లి: గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు



సిరికొండలో...



నిజామాబాద్‌రూరల్‌లో...

జాతిపితకు ఘన నివాళి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని గాంధీనగర్ లో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుజ్జి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, ఊట్పూరి ప్రదీప్, సింగిరెడ్డి శేఖర్, వేములవాడ జగదీష్, శంకర్, సుంకరి రాజేశ్వర్, గణేష్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సిరికొండ: భారత జాతిపిత మహాత్మ గాంధీ స్ఫూర్తిని కొనసాగిస్తూ అమరవీరుల ఆశయాల సాధనకు పునరంకితమవ్వాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పిలుపునిచ్చారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ 76వ వర్ధంతి, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. మొదటగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించనైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి స్వాతంత్రాన్ని తెచ్చి విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మహాత్ముడు గాంధీజీ అని కొనియాడారు. దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. గాంధీజీ అనుసరించిన శాంతి, సౌభ్రాతృత్వం, లౌకిక వాదాన్ని అవలంభిస్తూ, అమరవీరుల ఆశయాల సాధనకు భారతీయులందరూ కృషి చేయడమే నిజమైన నివాళులని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌రూరల్: తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాలలో 30 జనవరి, 2024న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవీందర్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్రోద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్. కరుణాకర్, డాక్టర్ వన్నెల్దాస్ శ్రీనివాస్,సువర్చల, శ్రీకాంత్, హరిత, లింగమూర్తి, నరేందర్, నూజ్రత్, శోభ, ప్రసాద్, నాగేందర్, యాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన యువకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకులు, మాదాపూర్ గ్రామ యువకులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామ సమస్యలు, గ్రామంలో శివాలయానికి బోరు, కాంపౌండ్ వాల్ కావాలని కోరారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొప్పరీ వినోద్, వీడీసీ ప్రెసిడెంట్ నవీన్, టెంపుల్ చైర్మన్ ప్రశాంత్, కమిటీ సభ్యులు పెంటాద్రి, వంశి, సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల హాజరుశాతం పెంపొందించాలి

నవతెలంగాణ-పిట్లం

ఉపాధిహామీలో భాగంగా కూలీల హాజరుశాతాన్ని పెంపొందించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహి స్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ యాక్ట్‌ను నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు నిర్వహించి అధిక డబ్బులను లబ్ధిపొందాలని ఆయన సూచించారు. పనులకు రానివారికి హాజరు వేసి గ్రూపు కూలీలు నష్టపోవద్దని సూచించారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లతో పాటు పంచాయతీ సెక్రెటరీల సమావేశంలో ప్రతి గ్రామంలో 50 మంది ఉపాధిహామీ కూలీలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపిఓ బ్రహ్మం మాట్లాడుతూ.. నూటికి నూరుశాతం ఇంటి పన్ను, లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం, స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన వారి నుంచి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తులు స్వీకరించాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో శివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

రైతుబంధు డబ్బులు బ్యాంక్ ఖాతాలో హోల్డ్

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆర్మూరు మండలం అంకాపూర్ యూనియన్ బ్యాంక్ లో తమ రైతుబంధు డబ్బులు హోల్డ్‌లో పెట్టారని జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన కోలి ప్యాక్ సాయి రెడ్డి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు మంగళవారం తెలిపారు. తన బ్యాంకు పొదుపు ఖాతా అంకాపూర్ యూనియ న్ బ్యాంకులో ఉందని తెలిపారు. 2020 సంవత్సరంలో క్రాప్ లోన్ రెన్యువల్ చేయించడానికి జమన త్ దారుని తీసుకొని పోయి బ్యాంక్ మేనేజర్ ను అడగగా, అప్పుడు బ్యాంక్ మేనే జర్ ఇంకా టైం ఉన్నదని అన్నారని అన్నారు. అనుకోకుండా బ్యాంకులు బంద్ వచ్చిన మరలా బ్యాంకు వర్కింగ్ డే లో జమానత్ దారున్ని తీసుకొని పోతే టైం అయిపోయిందని బ్యాంక్ మేనేజర్ తెలిపారని అన్నారు. కావున తీసుకున్న రుణం 60,000 రూపాయలు ఇట్టి రూపాయలకు వడ్డీ 44 వేల 473 రూపాలు వడ్డీ అయిందని చెప్పి ఇట్టి రూపా యలు కట్టమని సాయి రెడ్డి ఇంటికి వచ్చారని తెలిపారు. ఆ సమయంలో సాయి రెడ్డి కాలుకు దెబ్బ తగలడంతో కాలు క్యాప్చర్ అయినందున, బ్యాంకుకు వెళ్లలేదని చెప్పారు. ఆయనను బ్యాంకు వారు మళ్ళీ ఇంటికి వచ్చి ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతము సాయి రెడ్డి పొదుపు ఖాతాలోకి రైతుబంధు డబ్బులు వచ్చినవని, ఇప్పుడు తీసుకుందామంటే బ్యాంకు మేనేజర్ తన పొదుపు ఖాతా కు లాక్ చేశారని, అంకాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌తో మాట్లాడి డబ్బులు ఇప్పించగలరని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ విషయమై అంకాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయను వివరణ కోరగా.. గత మూడు సంవత్స రాల నుంచి క్రాప్ లోన్ రెన్యువల్ చేయించకోన oదున ఆటోమేటిగ్గా హెడ్ ఆఫీస్ నుంచి సాయి రెడ్డి పొదుపు ఖాతకు లాక్ పడిందని తెలిపారు. పొదుపు ఖాతా కు లాక్ చేసే అధికారం బ్యాంక్ మేనేజర్‌కు లేదని తెలియజేశారు.

లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు వివరణ కోరగా.. రైతుబంధు డబ్బులకు క్రాప్ లోనుకు ఎటువంటి సంబంధమూ లేదన్నారు. అంకాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్‌తో రైతుబంధు డబ్బుల గురించి మాట్లాడి ఇప్పిస్తామన్నారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ ను టెక్నికల్ ఆఫీసర్ తో మాట్లాడి ఒక వన్ వీక్ లో ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల ముస్లిం కమిటీ నాయకులు

నవతెలంగాణ-నందిపేట్

మండల ముస్లిం కమిటీ నాయకులు ఆర్మూర్ ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డిని మంగళవారం అంకాపూర్ వెళ్లి ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కుల మతాలకు అతీతంగా పార్టీ జెండాలకు అతీతంగా అందరికి కలుపుకొని పని చేస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరు తన ఆత్మీయులే అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నందిపేట్ మండల ముస్లిం కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ జావేద్ (ఖుదానూర్), ఫౌండర్ షేక్ గౌస్, కోశాధికారి మహిమూద్ (తల్వేద), ఈసీ మెంబర్లు షాదుల్లా అయిలపూర్, డా. గుడుసాబ్ దేవిపట్నం, గ్రామాల మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఇమ్రాన్ మల్లారం, రావుఫ్ ఉమ్మెడ, షరీఫ్ రైతు ఫారం, పాషా బాద్గుణ, తదితరులు ఉన్నారు.

మానవత్వాన్ని చాటిన బాలకిషన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మహిళకు హైదరాబాద్‌లోని కిమ్స్ వైద్యశాలలో గర్భసంచి ఆపరేషన్ నిమిత్తమై (బి)పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం, రక్తనిధి కేంద్రాలలో దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకి తెలియజేయ డంతో కామారెడ్డి జిల్లా సింగరాయపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ హైదరాబాద్‌కి వెళ్లి సకాలంలో రక్తాన్ని అందించారు. రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ అధ్యక్షులు జితేష్ వి.పాటిల్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న తరపున అభినందనలు తెలియజేశారు.

బిజినెస్

ప్రయివేటు టెల్కోల వసూళ్ల ఎత్తుగడ..!

- 2జి, 3జి సేవల నిలిపివేతకు ప్రతిపాదనలు : ట్రాయ్‌తో సంప్రదింపులు
- 4జి, 5జితో రెవెన్యూ పెంచుకునే ప్రయత్నం
- బీఎస్ఎన్ఎల్‌ను దెబ్బగొట్టే కుట్ర
- 25 కోట్ల పైగా మందిపై భారం



న్యూఢిల్లీ : పేదలు, పెద్ద వయస్సు వాళ్లను పీక్కు తినడానికి ప్రయివేటు టెలికం కంపెనీలు ఎత్తుగడలు వేస్తున్నాయి. దేశంలో 2జి, 3జి సేవలను నిలిపి వేయాలని ఆ సంస్థలు చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు నిదర్శనం. దీంతో మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)ను దెబ్బగొట్టే ప్రక్రియను ముమ్మరం చేశాయని స్పష్టమవుతోంది. దేశంలో ఇంటర్నెట్ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయి. టెల్కోలు 4జి, 5జి సేవలను పెంచుతున్నాయి. అయినప్పటికీ 2జి, 3జి సర్వీసులు వాడేవారు దేశంలో కోట్లాది మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కోట్లాది మంది పెద్దవాళ్ళు, నిరక్షరాస్యులు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జి సేవలనే వినియోగించుకుంటున్నారు. ఈ విభాగంలో బిఎస్ఎన్ఎల్ విస్తృతంగా వినియోగదారులను కలిగి ఉంది. కాగా.. 2జి, 3జి సేవలను పూర్తిగా రద్దు చేయాలని రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా టెల్కోలు తాజాగా టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్)కు ప్రతిపాదనలు అందించాయి. దీనికి సంబంధించి కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరాయి. కాగా దీనిపై భారతీ ఎయిర్‌టెల్ మాత్రం తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. దేశంలో దాదాపు 25 కోట్ల మంది పైగా ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌ను వాడుతున్నారని అంచనా.

2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జి, 5జిలోకి మారతారని పేర్కొంది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 5జి ఎకోసిస్టమ్‌తో యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని జియో పేర్కొంది. ఇప్పటికీ దేశంలో 2జి నెట్‌వర్క్‌ను ఉపయోగించే వారి సంఖ్య భారీగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జి, 5జి సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకో లేకపోతున్నారని తెలిపింది. 2జి సేవలను రద్దు చేస్తేనే 4జి, 5జికి అప్‌గ్రేడ్ అవుతారని పేర్కొంది.

గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. 4జి, 5జి కోసం పేదలు స్మార్ట్‌ఫోన్‌కు మారాలంటే భారం పడనుంది. ఇప్పటికీ అనేక మందికి స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ కూడా తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో 2జి, 3జి సర్వీసులను పూర్తిగా రద్దు చేయాలని ప్రయివేటు టెల్కోలు ప్రతిపాదనలు చేయడమంటే ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని, వారిని దోచుకోవడమేనని నిపుణులు పేర్కొంటున్నారు. టెలికం కంపెనీలు తమ ఆదాయాలను పెంచుకోవడానికి వేస్తున్న పెద్ద ఎత్తుగడ అని విమర్శిస్తున్నారు. మరోవైపు 2జి విభాగంలో అత్యధిక మంది వినియోగదారులు కలిగి ఉన్న బిఎస్ఎన్ఎల్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలో ఇది ఒక భాగమని విశ్లేషిస్తున్నారు.

62 కొత్త మార్కెట్లలో ఐకియా డోర్ స్టెప్ డెలివరీ సేవలు

నవతెలంగాణ - హైదరాబాద్



ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్ల ఉత్సాహం, డిమాండ్, సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. ఈ కొత్త కస్టమర్ మీటింగ్ పాయింట్లు 7,500కి పైగా చక్కగా రూపొందిన, సరసమైన, మంచి నాణ్యత, పనితీరు, స్థిరమైన గృహోపకరణ ఉత్పత్తులతో పాటు ఇంటి కోసం ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తాయి. కస్టమర్లు ఐకియా యాప్ని ఉపయోగించి తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేయగలరు, బ్రాండ్ వెబ్సైట్ ఐకియా. ఇన్ ద్వారా లేదా దాని 'షాప్ బై ఫోన్' సహాయ సేవ ద్వారా ఆన్లైన్ ఆర్డర్ చేయవచ్చు.

ఎలీజీ క్యూఎస్ఈడి 83 సిరీస్ ఆవిష్కరణ

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ ఎలీజీ ఎలక్ట్రానిక్స్ తన ఎలీ క్యూఎస్ఈడి (క్వాంటమ్ నానోసెల్ డిస్ప్లే) 83 సిరీస్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది హైదరాబాద్లో ఎల్ఈడీ తదుపరి తరం పరిణామం. విజువల్ ఎక్సలెన్స్, లీనమయ్యే వినోదం కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడం, ఎలీజీ క్యూనెడ్ క్వాంటమ్ నానోసెల్ డిస్ప్లే 83 సిరీస్ ద్వారా సంపూర్ణ వీక్షణ అనుభవాన్ని అందించడం దీని ఉద్దేశం. హైదరాబాద్లోని క్రోమా కూకట్పల్లి స్టోర్లో దీన్ని లాంచ్ చేశారు. ప్రత్యేకంగా 55 క్యూఎస్ఇడి 83 మోడల్ను ఆవిష్కరించారు. ముఖ్య హాజరీలలో రీజనల్ బిజినెస్ హెడ్ శశికిరణ్ రావు, బ్రాంచ్ మేనేజర్ జీవన్ కొమ్మినేని ఉన్నారు.

కేరళలో పిపిపి-మోడల్ ఏటీఎల్ మొదటి వార్షికోత్సవం

నవతెలంగాణ - హైదరాబాద్

ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈ హెచ్ఎస్ఎస్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా ఒక-ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాలలోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడం, యువతలో ఎంటర్ప్రెన్యూర్షిప్ మరియు నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది.

రుషీల్ డెకర్ లాభాల్లో 11% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రుషీల్ డెకర్ నికర లాభాలు 11.03 శాతం పెరిగి రూ.11.36 కోట్లుగా నమోద య్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10.23 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.210.31 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. గడిచిన క్యూ3లో 1.34 శాతం పెరిగి రూ.213 కోట్లుగా నమోదయ్యాయి. వచ్చే 3-4 ఏళ్లలో తమ ఎగుమతులను రూ.500 కోట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామని రుషీల్ డెకర్ లిమిటెడ్ సిఎండి కృపేష్ ఠక్కర్ పేర్కొన్నారు. తాము దీర్ఘకాల వృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.

హిజాబ్ మా హక్కు




- రాజస్థాన్‌లో నినదించిన ముస్లిం బాలికలు
- బీజేపీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై నిరసన

జైపూర్ : కొందరు విద్యార్థులు హిజాబ్ ధరించడం వల్లనే పాఠశాల వాతావరణం కలుషిత మైపోయిందంటూ రాజస్థాన్‌లోని హవామహల్ ఎమ్మెల్యే, హిందూ మత బోధకుడు బాబా బల్ముకుంద్ ఆచార్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీనిపై జైపూర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థినులు తీవ్ర నిరసన తెలిపారు. ఎమ్మెల్యే ప్రకటనను వారంతా ఖండిస్తూ హిజాబ్ ధారణ తమ హక్కు అని నినదించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గంగాపోల్ ప్రాంతంలోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ బాలికల పాఠశాల విద్యార్థినులు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

'మేము ఏం ధరించాలో చెప్పడానికి ఆయన ఎవరు? మేము ఇక్కడికి చదువుకోవడానికి వచ్చాం. చదువుకుంటాం. ఆచార్య క్షమాపణ చెప్పే వరకూ నిరసన ఆపం. ఆయన ఎప్పుడూ ముస్లింలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.

కొన్నిసార్లు ముస్లింలు నడుపుతున్న మాంసం దుకాణాలను టార్గెట్ చేశారు. ఇప్పుడేమో హిజాబ్ మీద. పాఠశాలలో హిజాబ్ వద్దని ఇవాళ అన్నారు. హిజాబ్ ధరించి పాఠశాలకు రాకుండా రేపు మమ్మల్ని అడ్డుకోవచ్చు. పాఠశాలలో చదువుకుంటున్న ముస్లిం విద్యార్థులే ఆయన లక్ష్యం. హిజాబ్ ధరించడం మా హక్కు' అని వారు స్పష్టం చేశారు. కాగా జరిగిన ఘటనపై ఫిర్యాదు అందితే విచారిస్తామని పోలీసులు తెలిపారు. అయితే ఇప్పటి వరకూ ఈ విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు.

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఆచార్య అతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఆయన హిజాబ్ ధారణపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిని సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. 'అసలు ఈ హిజాబ్ దేనికి సంబంధించింది? బాలికలకు వివాహం అయిందనడానికి అది గుర్తా?' అంటూ ఆయన ఉపాధ్యాయులను ప్రశ్నించారు. హిజాబ్ ధరించిన వారు శ్వాస తీసుకోగలరా అని కూడా అడిగారు. హిజాబ్ కారణంగా పాఠశాల వాతావరణం కలుషితమైపోయిందని చెప్పారు. పాఠశాలలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆచార్య భారత్ మాతా కీ జై, సరస్వతి మాతా కీ జై అంటూ నినాదాలు కూడా చేశారు. కొందరు విద్యార్థినులు తనతో గొంతు కలపకపోవడాన్ని గమనించి 'నాతో కలిసి నినాదాలు చేయవద్దని వారికి చెప్పారు' అని అన్నారు. ఆ తర్వాత జై శ్రీరాం అని కూడా ఆయన నినదించారు.

పాఠశాలలో వేర్వేరు డ్రస్ కోడ్లు ఎలా ఉంటాయని ఆచార్య ప్రశ్నించారు. ఇదే విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులను అడిగానని చెప్పారు. రెండు సంవత్సరాల పిల్లల నుండి పదో తరగతి చదివే వారి వరకూ హిజాబ్ లేదా బురఖా ధరిస్తున్నారని తెలిపారు. ఆచార్య గత సంవత్సరం జరిగిన రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో హవామహల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా స్వల్ప మెజారిటీతో ఎన్నికయ్యారు.

అప్పటి నుండి ఆయన తన మాటలు, చేతల ద్వారా వార్తల్లో నిలుస్తున్నారు. గతంలో ఆయన మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. అవన్నీ అక్రమంగా ఏర్పాటు చేసినవని, వాటిని తొలగించాలని అధికారులకు హుకుం జారీ చేశారు. ఛోటీ కాశీగా పేరుగాంచిన జైపూర్‌ను కరాచీ కానివ్వబోనని చెప్పారు. రాష్ట్రంలోని పీతావస్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ వ్యక్తిపై దాడి చేశారని, అతనిపై ఉమ్మేశారని ఆచార్యపై ఆరోపణలు ఉన్నాయి.

మోడీ గ్యారెంటీ ఒక 'జుమ్లా'

- భారత్‌లో అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణం
- అందుకే ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న యువత
- కేంద్రంపై ప్రియాంక గాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌లో ఉపాధి కోసం భారత యువతను అక్కడకు తరలించే చర్యపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కారు తీరును తప్పుబట్టారు. ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, మోడీ గ్యారెంటీ అని చెప్పే మాటలు కేవలం ఒక 'జుమ్లా(అబద్ధపు హామీ)'గా ఆమె అభివర్ణించారు.

భారత్ ఎదుర్కొంటున్న అసలైన సమస్య నిరుద్యోగం, ద్రవ్యోల్బణమనీ, దీనికి బీజేపీ సర్కారు వద్ద పరిష్కారం లేదని ప్రియాంక అన్నారు. ఇజ్రాయెల్ దేశంలో పని కోసం కార్మికులను పంపటానికి నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రజలు క్యూలో నిలబడిన ఒక వీడియోను ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో షేర్ చేశారు.

" ఒకవేళ ఎక్కడైనా యుద్ధం అనేది జరిగితే.. తొలుత మనం అక్కడున్న మన పౌరులను రక్షించుకుంటాం. తర్వాత వారిని మన దేశానికి తీసుకొస్తాం. అయితే, యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు వెళ్లటానికి సాహసిస్తున్న వేలాది మంది యువతను ప్రభుత్వం కనీసం రక్షించటంలేదు. ఇది నేటి నిరుద్యోగ ఫలితమే" అని ప్రియాంక 'ఎక్స్' పోస్ట్‌లో హిందీలో రాసుకొచ్చారు. 'ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ', 'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు', 'మోడీ గారి గ్యారెంటీ' అంటూ ఎన్నికల సమయంలో చెప్పే మాటలు కేవలం జుమ్లా అని ఆమె పేర్కొన్నారు. యువతకు వారి దేశంలో ఉద్యోగాలు రావటం లేదని ప్రశ్నించారు. " యుద్ధవాతావరణంలో ఉన్న ఇజ్రాయెల్‌కు యువతను పంపించటానికి భారత ప్రభుత్వం దేని ఆధారంగా అనుమతులు జారీ చేసింది? మన యువత జీవితాన్ని రక్షించే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అని ప్రియాంక ప్రశ్నించారు. భారత యువత ఇదంతా అర్థం చేసుకుంటున్నదని వివరించారు.

రేవంత్ చాలా ఈజీగా కేసీఆర్‌ని దించేశారు

- సీనియర్ నేత మోత్కుపల్లి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్‌ను దించేందుకు ఎంతో మంది ప్రయత్నించినా సాధ్యం కాలేదని కాంగ్రెస్ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి చాలా ఈజీగా ఆయన్ను దించేశారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అరికెల నర్సారెడ్డి, రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు.

కేసీఆర్ నియంత పాలనను అంతమొందించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఓడిపోయిన తెల్లారి నుంచే కేటీఆర్ బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సోనియా ఇచ్చిన తెలంగాణను తానే తెచ్చానని కేసీఆర్ డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులపై విచారణ చేయించనుందని తెలిపారు.

మైనార్టీలపై కేటీఆర్ దొంగ ప్రేమ : ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

మాజీ మంత్రి కేటీఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమ ఒలకపోస్తున్నారని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభ వన్‌లో ఆయన విలేకర్లతో మాట్లా డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేరుస్తుందని భరోసా ఇచ్చారు.

ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలతో రెండున సీఎం భేటీ

- మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెడుతోంది. ఫిబ్రవరి రెండున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో బహి రంగ సభ నిర్వహించి ఎన్నికల శంఖారావాన్ని మొగించనుందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలతో సీఎం రేవంత్ భేటీ అవు తారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభ వన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతివనం నిర్మిస్తామని నాడు హామీ ఇచ్చారని చెప్పారు. రేవంత్ ఆ మాట నిలబెట్టుకోబోతున్నారని తెలిపారు. అక్కడి నుంచే సీఎం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. దేవుడు, మతం పేరిట రాజకీయాలు చేసే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ఇంద్రవెల్లి సభ నాంది పలుకబోతోందని హెచ్చరించారు. కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభ ఉంటుందన్నారు.

మూడు కోట్లకు చేరువలో కోవిడ్ మరణాలు!

న్యూయార్క్ : కోవిడ్-19 కారణంగా మరణించిన వారి మరణాలపైన లండన్ నుంచి వెలువడే ఎకనామిస్ట్ మ్యాగజైన్ తాజా గణాంకాలను ప్రచురించింది. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ వల్ల చనిపోయిన వారి సంఖ్య 28.5మిలియన్లు అని ఎకనామిస్టు రాసింది. ఈ సంఖ్య 2023లో అధికారికంగా ప్రకటించిన 7మిలియన్ల కంటే 4.1రెట్లు ఎక్కువ. అమెరికాలో కోవిడ్ అక్టోబర్ మధ్యలో వేగవంతమై నూతన సంవత్సరం నాటికి శిఖరాగ్ర స్థాయికి చేరింది. గత మే నెలలో కోవిడ్ పబ్లిక్ హెల్త్ ఎమర్జన్సీ (పిహెచ్ఇ) ని బైడెన్ రద్దు చేయాలని నిర్ణయించిన తరువాత కోవిడ్ వల్ల సంభవించిన మరణాలను అధికారికంగా తక్కువచేసి చూపటం జరుగుతోంది. ఈ వారారంభంలో రోజుకు 10లక్షల కోవిడ్



ఇన్‌ఫెక్షన్లు ఉండగా అమెరికాలో కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతున్నట్టుగా చూపిస్తున్నారు. తాజా కోవిడ్ వెల్లువలో గత మూడు నెలల కాలంలో 10కోట్ల అమెరికన్లకు కోవిడ్ సోకింది. ఇది అమెరికా మొత్తం జనాభాలో మూడవ వంతు. ఇలా కోవిడ్ సోకినవారిలో చాలామందికి గతంలో కోవిడ్ సోకిన చరిత్ర ఉంది. దీనితో వీరికి సుదీర్ఘ కాలం కోవిడ్ సోకే అవకాశం ఉంటుంది. అంతేకాదు కోవిడ్ పర్యవసానంగా వచ్చే గుండె జబ్బుల, ఇతర కోవిడ్ సంబంధిత ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఈ అంచనాలను మిగిలిన ప్రపంచానికి వర్తింపజేసినప్పుడు నేడు ప్రపంచ వ్యాప్తంగా చెలరేగుతున్న జెఎన్-1 రకం కోవిడ్ వల్ల 100 నుంచి 200కోట్ల మందికి కోవిడ్ సోకి ఉంటుంది. అంటే రానున్న రోజుల్లో అనేక లక్షల మందికి దీర్ఘ కాలం కొనసాగే కోవిడ్ సోకే వీలుంటుంది. ఇలా కోవిడ్ మరలా మరలా సోకటంవల్ల గుండె జబ్బులు, మెటబాలిక్, న్యూరలాజికల్ సమస్యలు తలెత్తుతు న్నాయనే ఆందోళన సర్వత్రావుంది. డెసెంబర్ నెలలో 10వేలమంది చనిపోయారని 2024లో పెట్టిన మొదటి పత్రికా సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని మెయిన్‌స్ట్రీమ్ మీడియా పట్టించుకోవటంగానీ, ఈ ప్రమాదం పర్యవసానాలను గురించి హెచ్చరిం చటంగానీ చేయలేదు. కోవిడ్ మరణాల సంఖ్య వాస్తవ మరణాలను ప్రతిబింబించటం లేదని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

'ట్రంప్ గెలిస్తే పుతిన్‌తో అవగాహనకు వస్తాడు : చెక్ ప్రెసిడెంట్

న్యూయార్క్ : డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యే సాధ్యతవల్ల ఏర్పడే అననుకూల పర్యవసానాలను ఎదుర్కొనేందుకు ఐరోపా దేశాలు సంసిద్ధంగా ఉండాలని చెక్ ప్రెసిడెంట్ పీటర్ పావెల్ అన్నాడు. నవంబర్ లో జరిగే ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ గెలవటం జరిగితే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాడిమీర్ పుతిన్‌తో ఒక ఒప్పందానికి వచ్చే అవకాశం ఉంటుందని, అటువంటి ఒప్పందం ఉక్రెయిన్ కు గానీ, ఐరోపా కుగానీ ఏవిధంగాను లాభసాటిగా ఉండదని 'రేడియో జుర్నల్' అనే రేడియో స్టేషన్ కి ఇచ్చిన ఒక ఇంటర్‌వ్యూ లో పావేల్ హెచ్చరించాడు. "అమెరికాతోగల స్నేహ సంబంధాలను చెడగొట్టా లనిగానీ, మిత్ర దేశమైన అమెరికాకు సవాలు విసరాలనిగానీ నేను అనటం లేదు. అయితే అనేక సమస్యలను డోనాల్డ్ ట్రంప్ వేరే విధంగా అర్థం చేసుకుంటున్నాడన్న విషయాన్ని మనం వాస్తవ దక్పథంతో అంగీకరించాలి. ఒకవేళ ట్రంప్ గెలిస్తే మనం అమెరికా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలి. అదే సమయంలో మనం దానితోవచ్చే పర్యవసానాలను ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి" అని పావెల్ స్పష్టం చేశాడు.



ప్రస్తుత అమెరికా అధ్యక్షుడైన జో బైడెన్ లాగానే డోనాల్డ్ ట్రంప్ కూడా ఈ సంవత్సరం నవంబర్ లో జరగనున్నఎన్నికల్లో అధ్యక్ష పదవికోసం పోటీప డుతున్నారు. తాను అధికారంలోగనుక ఉండివుంటే అసలు ఉక్రెయిన్ యుద్ధమే జరిగేది కాదని ట్రంప్ అనేక సార్లు చెప్పాడు. తనకు రష్యా, ఉక్రెయిన్ నాయకులతో సత్సంబంధాలున్నాయని ఆయన పదేపదే చెబుతుంటాడు. యుద్ధాన్ని ముగించేందుకు చర్చించటానికి తాను సరియైన స్థితిలో ఉన్నానని కూడా ఆయన చెబుతున్నాడు. అయితే ట్రంప్ తన శాంతి ఒప్పంద స్వరూపం ఎలా ఉంటుందో ఎప్పుడూ చెప్పలేదు. ట్రంప్ ధోరణి చాలా ప్రమాదకరంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడిమీర్ జెలెన్స్కీ అన్నాడు. జాతీయ భద్రతా ప్యాకేజీ కింద 106బిల్లియన్ల నిధుల ఆమోదం జరగకుండా రిపబ్లికన్లు అడ్డుపడ్డారు. దీనిలో 60బిల్లియన్లు ఉక్రెయిన్ కు అందించే సహాయం కోసం ఉద్దేశింపబడ్డాయి.

బీజేపీతో పొత్తు ఉండదు : అన్నా డీఎంకే

చెన్నయ్ : రాబోయే లోకసభ ఎన్నికల్లో బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని అన్నా డీఎంకే తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టులోనే ఎన్డీఏ కూటమి నుండి అన్నా డీఎంకే బయటకు వచ్చింది. రెండు కోట్ల మంది పార్టీ కార్యకర్తల మనోభావాలను, ఆకాంక్షలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. తాజాగా రాబోయే లోకసభ ఎన్నికల్లోనూ బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆ పార్టీ నాయకుడు డి.జయకుమార్ చెప్పారు. లోకసభ ఎన్నికల కోసం సీట్ల సర్దుబాటుపై వివిధ పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, దీనిపై సరైన సమయంలో ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు.

సీట్ల సర్దుబాటుపై చర్చించేందుకు అన్నా డీఎంకే ఓ కమిటీని ఏర్పాటు చేసింది. దానితో పాటు ఎన్నికల ప్రచార కమిటీని కూడా నియమించింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తన పార్టీ కంటే తనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చుకుంటారని జయకుమార్ ఎత్తిపొడిచారు. 'ఎప్పుడూ జరగని విషయాలపై అన్నామలై ప్రకటనలు చేస్తుంటారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆయన ఇలా చేస్తారు. అయితే ఈ ఎత్తుగడ ఫలించదు' అని అన్నారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అన్నాదురైపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బీజేపీతో సంబంధాలను అన్నా డీఎంకే తెంచుకుంది. '1950 ప్రాంతంలో మదురైలో జరిగిన ఓ కార్యక్రమంలో హిందూ విశ్వాసాలకు వ్యతిరేకంగా అన్నాదురై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. వీటిని స్వాతంత్ర్య సమరయోధుడు పశుంపన్ ముత్తుమర్లిగ తేవర్ వ్యతిరేకించారు' అని అన్నామలై వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అన్నా డీఎంకేకు ఆగ్రహాన్ని కలిగించాయి. 1949లో అన్నాదురై డీఎంకేను స్థాపించారు. 1967లో తమిళనాడులో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్‌కు ఆయన రాజకీయ గురువు. ఎంజీఆర్ 1972లో అన్నా డీఎంకేను ఏర్పాటు చేశారు.

ఈడీ ముందుకు తేజస్వీ

- ల్యాండ్ ఫర్ జాబ్ మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించిన అధికారులు



పాట్నా : బీహార్‌లో రాజకీయ మార్పులు చోటు చేసుకున్న తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణలతో వేగం పెంచుతున్నది. రైల్వేలో ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో సోమవారం బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ విచారించిన విషయం విదితమే. దాని తర్వాతి రోజే మంగళవారం నాడు లాలూ కుమారుడు, బీహార్ తాజా మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. ఇదే కేసులో మనీ లాండరింగ్‌కు సంబంధించి ఈడీ అధికారులు ఆయనను విచారించారు.

ఉదయం 11.25 గంటలకు పాట్నాలోని ఈడీ కార్యాలయానికి తేజస్వీ చేరుకున్నారు. అక్కడ ఆయన మద్దతుదారులు ఈడీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు వినిపించారు. ఇదే కేసులో తేజస్వీని ఈడీ గతేడాది ఏప్రిల్‌లో ఎనిమిది గంటల పాటు విచారించింది. గతేడాది డిసెంబర్ 22న ఈడీ పంపిన సమన్లను తేజస్వీ పట్టించుకోలేదు. ఈ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ పది గంటల పాటు విచారించిన విషయం విదితమే.

15 మంది పీఎఫ్ఐ కార్యకర్తలకు మరణశిక్ష

తిరువనంతపురం : కేరళలో బీజేపీ నాయకుడు రంజిత్ శ్రీనివాసన్ హత్య కేసులో నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కు చెందిన 15 మందికి మరణశిక్ష పడింది. ఈ మేరకు మావెలిక్కరల అడిషనల్ సెషన్స్ జడ్జి వి.జి శ్రీదేవీ ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ తీర్పును కేరళ హైకోర్టు ధృవీకరించాల్సిన అవసరం ఉన్నది. రంజిత్ శ్రీనివాసన్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీగా పని చేశారు. 2021, డిసెంబర్ 19న అలప్పుజలోని తన ఇంటిలో రంజిత్ శ్రీనివాసన్ అతని భార్య, తల్లి, బిడ్డ ముందే దారుణ హత్యకు గురయ్యారు.

డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,379 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ 2023-24 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 10.6 శాతం వృద్ధితో రూ.1,378.9 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,237.90 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.6,789.80 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో 6.6 శాతం వృద్ధితో రూ.7,236.80 కోట్లకు చేరింది. " మరో త్రైమాసికంలోనూ మేము ఇది వరకు ఎప్పుడూ లేని స్థాయిలో అమ్మకాల ప్రగతిని కనబర్చాము. కొత్త ఉత్పత్తుల ప్రగతికి తోడు అమెరికా మార్కెట్‌లో వ్యాపార వాటా పెరిగింది. యూరప్‌లోనూ కొత్త ఉత్పత్తులకు మద్దతు లభించింది. కీలక వ్యాపారాల బలోపేతాన్ని కొనసాగిస్తాం." అని డాక్టర్ రెడ్డీస్ కో చైర్మన్ జీవి ప్రసాద్ పేర్కొన్నారు. జనరిక్ ఉత్పత్తుల గ్లోబల్ వ్యాపారం 7 శాతం పెరిగి రికార్డ్ స్థాయిలో రూ.6310 కోట్లకు చేరింది. భారత్‌లో 5 శాతం వృద్ధితో రూ.1180 కోట్ల రెవెన్యూ చోటు చేసుకుంది. దేశంలో మూడు కొత్త బ్రాండ్లను విడుదల చేసినట్లు వెల్లడించింది.

డబ్బా కొట్టుకోవటం కాదు... హామీలపై శ్రద్ధ చూపండి...

- కాంగ్రెస్‌కు మాజీ మంత్రి హరీశ్ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేయని పనులకు డబ్బా కొట్టుకునే బదులు ఎన్నికల హామీల అమలుపై శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సూచించారు. స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్టు' ఉందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సుల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, అది తమ ఘనతగా కాంగ్రెస్ హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమని తెలిపారు.. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ వేస్తామన్న హామీ అమలు మరిచిన ఆ పార్టీ దాన్నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి ఆర్భాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిందని గుర్తుచేశారు. గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఆ పార్టీ చెప్పినట్టుగా ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3,4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు.

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్సార్బీ)ని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని తెలిపారు.